# విశ్వంవాయిస్

ఆవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY



DOWNLOAD APP
విశ్వంవాయిస్
DOWNLOAD

విశ్వంవాయిస్ మొబైల్ యాప్
ముఖ్య విశేషాలు:
* దేశంలోని 26 ప్రముఖ పట్టణాల వార్తా విశేషాలు
* జ్యోతిష్య సంబంధ వివరాలు మరియు షాపింగ్
* బ్రేకింగ్ న్యూస్ అలర్ట్
* వార్తలు, బిజినెస్, సినిమాలు, క్రీడలు, లైఫ్ స్టైల్,
* ఇ-మెయిల్ , ట్విట్టర్, ఫేస్ బుక్ ద్వారా షేర్ చేసుకునే సౌకర్యం

www.viswamvoice.com/download



SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 07 సంచిక : 197 అమలాపురం ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ బుధవారం 06 మార్చి 2024 పేజీలు : 12 వెల: 2/-




# విశాఖనే రాజధాని




- ప్రమాణ స్వీకారం చేస్తా.. వైజాగ్‌లోనే ఉంటా.. సీఎం జగన్ సంచలన వ్యాఖ్యలు..
- విశాఖలో 'విజన్ విశాఖ' సదస్సు వచ్చే ఎన్నికల తర్వాత విశాఖ నుంచి పాలన సాగిస్తానన్న సీఎం జగన్
- అమరావతి రాజధానికి తాము వ్యతిరేకం కాదని వెల్లడి
- విశాఖ వంటి పెద్ద నగరం రాష్ట్రానికి అవసరమని స్పష్టీకరణ

**విశాఖపట్నం విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్‌లో విజన్ విశాఖ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ఓ ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. విశాఖపట్నం వేదికగా మార్చి 5న ఉదయం 11 గంటలకు రాడిసన్ హోటల్?లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పాల్గొన్నారు. అలాగే ఈ సమావేశంలో పాల్గొనడానికి స్థానిక పారిశ్రామిక వేత్తలతో పాటు దేశ విదేశాల నుంచి పలువురు పారిశ్రామిక వేత్తలు విశాఖకు వచ్చారు. ప్రభుత్వం సంక్షేమానికే పరిమితమైందన్న ప్రతిపక్షాల విమర్శల నేపథ్యంలో ఇప్పటివరకు రాష్ట్రంలో జరిగిన అభివృద్ధితో పాటు భవిష్యత్ ప్రణాళికలను ముఖ్యమంత్రి జగన్ స్వయంగా వివరించారు.

వివరాలు 2లో..






## మరో రష్యా నౌక ధ్వంసం

### ధ్వంసం చేసిన ఉక్రెయిన్..
### రెండు నెలల వ్యవధిలో ఇది మూడోది

కీవ్: రష్యా కు చెందిన కొత్త పెట్రోలింగ్ నౌకను ధ్వంసం చేసినట్లు ఉక్రెయిన్ రక్షణశాఖ మంగళవారం ప్రకటించింది. నల్ల సముద్రంలో ఈ దాడి జరిగినట్లు తెలిపింది. ఈమేరకు ఎక్స్‌లో పోస్టు చేసింది. "రష్యాకు చెందిన సెర్గీ కొత్వోవ్ అనే నౌక

వివరాలు 2లో..

## ముగిసిన ప్రధాని మోదీ తెలంగాణ పర్యటన...

### వీడ్కోలు పలుకుతూ 11 విజ్ఞప్తులతో లేఖ ఇచ్చిన రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణ పర్యటన ముగిసింది. రెండు రోజుల పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఆదిలాబాద్, సంగారెడ్డి బీజేపీ విజయ సంకల్ప సభలలో పాల్గొన్నారు. నిన్న ఉదయం తెలంగాణలో పర్యటన అనంతరం మధ్యాహ్నం తమిళనాడు సభలో

వివరాలు 2లో..



## 50 ఏళ్లకే పింఛను..

### మరో రెండు మూడు మీటింగులు చాలు...
### వైసీపీ పని ఫినిష్: చంద్రబాబు
### మంగళగిరిలో జయహో బీసీ సభ
### బీసీ డిక్లరేషన్ విడుదల
### బీసీ డిక్లరేషన్ ను ఆషామాషీగా తీసుకురాలేదన్న చంద్రబాబు
### ఎంతో అధ్యయనం చేశామని వెల్లడి
### ఇది చరిత్రను తిరగరాసే డిక్లరేషన్ అని ఉద్ఘాటన

...2లో



## నాపై నమోదైన కేసుల వివరాలు ఇవ్వండి..

### టీడీపీ అధినేత చంద్రబాబు

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** నామినేషన్‌లో పొందుపరిచేందుకు తనపై నమోదైన కేసుల వివరాలు ఇవ్వాలని తెదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడు పోలీసు శాఖను కోరారు. ఈ మేరకు డీజీపీ కసిరెడ్డి రాజేంద్రనాథ్‌రెడ్డికి లేఖ రాశారు. 2019 తర్వాత వివిధ జిల్లాల్లో తనపై నమోదైన కేసుల వివరాలు ఇవ్వాలని లేఖలో పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై పోరాడుతున్న తనపై అక్రమ కేసులు పెట్టారని.. ఈ క్రమంలో 2019 నుంచి నమోదైన కేసుల వివరాలు తెలపాలని విజ్ఞప్తి చేశారు. 'కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థి తమపై నమోదైన కేసుల వివరాలు నామినేషన్ దాఖలు చేసే సమయంలో అధికారులకు

వివరాలు 2లో..



## దేశవ్యాప్తంగా 7 రాష్ట్రాల్లో 17 చోట్ల ఎన్ఐఏ సోదాలు

2013లో బెంగళూరు సెంట్రల్ జైలు నుండి తప్పించుకున్న లష్కరే తోయిబా ఉగ్రవాదుల పరారీకి సంబంధించి ఈ దాడులు జరుపుతున్నారు. బెంగళూరు, తమిళనాడు రాష్ట్రాల్లో విస్తృతంగా తనిఖీలు చేస్తున్నారు.

## గాల్లో ఢీకొన్న రెండు విమానాలు.. ఇద్దరు మృతి!

నైరోబీ: రెండు విమానాలు గాల్లో ఢీకొన్న ఘటన కెన్యాలో చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఓ శిక్షణ విమానం నేల కూలి ఇద్దరు మృతి చెందారు. పోలీసుల వివరాల ప్రకారం.. సఫారీలింక్ ఏవియేషన్‌కు చెందిన ఫ్లైట్ ఐదుగురు సిబ్బంది సహా 44 మందితో మంగళవారం ఉదయం నైరోబీలోని విల్సన్ ఎయిర్‌పోర్టు నుంచి టేకాఫ్ తీసుకుంది. అప్పటికే అక్కడినుంచి బయల్దేరిన ఓ చిన్నపాటి శిక్షణ విమానం గాల్లో చక్కర్లు కొడుతోంది. గగనతలంలో మహిళకు పురిటినొప్పులు.. డెలివరీ చేసిన పైలట్ ఈక్రమంలో నైరోబీ జాతీయ పార్కు గగనతలంలో ఉన్న శిక్షణ విమానాన్ని మరొకటి వచ్చి ఢీకొన్నట్లు పోలీసులు తెలిపారు. దీంతో చిన్న విమానం నేలకూలగా.. అందులోని ఇద్దరు పైలట్లు మృతి చెందినట్లు చెప్పారు. "టేకాఫ్ అయిన కొద్దిసేపటికే భారీ శబ్దం వినిపించింది.



దీంతో సిబ్బంది వెంటనే ఫ్లైట్‌ను వెనక్కి మళ్లించి, సురక్షితంగా ల్యాండ్ చేశారు. ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు" అని సఫారీలింక్ తెలిపింది. ఈ ఘటనపై విచారణ జరుపుతున్నట్లు అధికారులు వెల్లడించారు.

## ముందస్తు బెయిల్ పిటిషన్‌ను ఉపసంహరించుకున్న క్రిష్

### టాలీవుడ్ ను మరోసారి షేక్ చేసిన డ్రగ్స్ వ్యవహారం
### రాడిసన్ డ్రగ్స్ వ్యవహారంలో క్రిష్ పేరు
### ముందస్తు బెయిల్ పిటిషన్ వేసిన క్రిష్



**హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ :** హైదరాబాద్ లో డ్రగ్స్ వ్యవహారం మరోసారి టాలీవుడ్ ను షేక్ చేస్తోంది. రాడిసన్ హోటల్ లో కొందరు వ్యక్తులు డ్రగ్స్ తీసుకున్నారంటూ గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. అయితే, ఈ వ్యవహారంలో ప్రముఖ సినీ దర్శకుడు క్రిష్ పేరు రావడంలో అందరూ ఉలిక్కి పడ్డారు. క్రిష్ ను కూడా నిందితుడిగా పోలీసులు చేర్చారు. ఈ క్రమంలో ముందస్తు బెయిల్ కోసం క్రిష్ తెలంగాణ హైకోర్టులో పిటిషన్ వేశారు. ఈ పిటిషన్ ను నిన్న జస్టిస్ జి.రాధారాణి విచారించారు. ఈ సందర్భంగా క్రిష్ తరపు న్యాయవాది తన వాదనలు వినిపిస్తూ... ముందస్తు బెయిల్ పిటిషన్ ను వెనక్కి తీసుకుంటున్నట్టు తెలిపారు. క్రిష్ కు నిర్వహించిన టెస్టుల్లో నెగెటివ్ గా తేలింది. దీంతో, బెయిల్ పిటిషన్ ను క్రిష్ వెనక్కి తీసుకున్నారు.

# మరో రష్యా నౌక ధ్వంసం

(మొదటిపేజీ తరువాయి)

నల్ల సముద్రంలో పెట్రోలింగ్ నిర్వహిస్తుంటుంది. ఇటీవలే దీన్ని సబ్‌మెరైన్ స్థాయికి ఆధునీకరించారు. దీని విలువ 65 మిలియన్ డాలర్లు. ఉక్రెయిన్ రక్షణ విభాగానికి చెందిన గ్రూప్ 13 బృందం 'మాగురా-వీ5 శ్రేణి సముద్ర డ్రోన్లతో' దానిపై దాడి చేశాయి. ఈ దాడిలో నౌక తీవ్రంగా దెబ్బతింది" అని ట్వీట్‌లో పేర్కొంది. నల్ల సముద్రంలో రష్యా నౌకల గస్తీని ఏమాత్రం సహించేది లేదు ఉక్రెయిన్ చీఫ్ ఆఫ్ స్టాఫ్ ఆండ్రీ యెర్మాక్ తెలిపారు. ఈ దాడి నేపథ్యంలో క్రిమియా నుంచి రష్యాను కలిపే రైలు మార్గంలోని వంతెనపై రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేసినట్లు మాస్కో ప్రతినిధి వెల్లడించారు. గత నెలలో రష్యాకు చెందిన భారీ ల్యాండింగ్ నౌక 'సీజర్ కునికోవ్'ను ధ్వంసం చేసినట్లు ఉక్రెయిన్ ప్రకటించింది. అంతకుముందు ఒక మిసైల్ బోటును కూడా నాశనం చేసినట్లు వెల్లడించింది. దీంతో ఫిబ్రవరి నెలలోనే రష్యాకు చెందిన రెండు నౌకలను ఉక్రెయిన్ ధ్వంసం చేసింది. ఇటీవల కాలంలో రష్యాకు చెందిన ముఖ్య నౌకలపై నల్ల సముద్రంలో ఉక్రెయిన్ వరుస దాడులు చేస్తోంది. రెండు నెలల వ్యవధిలో ఇది మూడో దాడి.

# ముగిసిన ప్రధాని మోదీ తెలంగాణ పర్యటన...

(మొదటిపేజీ తరువాయి)

పాల్గొన్నారు. రాత్రికి తిరిగి హైదరాబాద్ చేరుకున్న ప్రధాని... రాజ్ భవన్‌లో బస చేశారు. ఉదయం తెలంగాణలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. పటేల్‌గూడ సభ అనంతరం హైదరాబాద్ చేరుకొని అక్కడి నుంచి బేగంపేట విమానాశ్రయం నుంచి ఒడిశాకు బయలుదేరారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధాని మోదీకి వీడ్కోలు పలికారు. వీడ్కోలు పలికిన వారిలో ఇంకా గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

**ప్రధానికి రేవంత్ రెడ్డి 11 విజ్ఞప్తులు**

వీడ్కోలు సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీకి సీఎం రేవంత్ రెడ్డి 11 విజ్ఞప్తులు చేశారు. కేంద్రం నుంచి సహకారం కావాలని కోరారు. హైదరాబాద్ మెట్రో విస్తరణ, అభివృద్ధి, మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధి, తుమ్మిడిహెట్టి ఎత్తిపోతల ప్రాజెక్టు అంశం, హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారిపై అమ్రాబాద్ ఫారెస్ట్ ఏరియా మీదుగా ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి ఆర్థిక మద్దతు, ఎన్టీపీసీలో 4000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి కేంద్ర సహకారం, ఇంటింటికీ నల్లా, ఐపీఎస్ క్యాడర్ పెంపు, హైదరాబాద్-రామగుండం, హైదరాబాద్-నాగపూర్ రహదారిపై రక్షణ శాఖ భూముల మీదుగా ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం, భారత్ మాలలో తెలంగాణకు ప్రాధాన్యత, తెలంగాణలో సెమీ కండక్టర్ల తయారీ తదితర అంశాల్లో సహకారం కోరుతూ విజ్ఞాపన లేఖను అందించారు.

# నాపై నమోదైన కేసుల వివరాలు ఇవ్వండి..

(మొదటిపేజీ తరువాయి)

తెలియజేయాల్సి ఉంటుంది. గత ఐదేళ్ల కాలంలో ప్రభుత్వ విధానాలపై పోరాడుతున్న కారణంగా పోలీసు స్టేషన్లలో, వివిధ ఏజెన్సీల ద్వారా కేసులు పెట్టారు. సంబంధిత ఏజెన్సీలు, అధికారులు నాపై పెట్టిన కేసుల విషయంలో సమాచారం ఇవ్వలేదు. ఎమ్మెల్యేగా, ప్రతిపక్ష నేతగా పనిచేస్తున్న నాపై 2019 నుంచి నమోదైన కేసుల వివరాలు తెలియజేయాలి. ఏ క్షణంలో అయినా ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉన్నందున ముందుగా ఈ వివరాలు తెలియజేయాలని కోరుతున్నా. వ్యక్తిగతంగా నేను ప్రతి పోలీస్ స్టేషన్ నుంచి సమాచారం పొందడం ఆచరణ సాధ్యం కాదు. అందుకే డీజీపీ కార్యాలయం ద్వారా కేసుల విషయంలో సమాచారం ఇవ్వండి" అని లేఖలో కోరారు. డీజీపీతో పాటు అన్ని జిల్లాల ఎస్పీలు, ఏసీబీ, సీఐడీ విభాగాలకూ వేర్వేరుగా చంద్రబాబు లేఖలు పంపారు. రహస్యంగా ఉంచిన అక్రమ కేసులతో ప్రభుత్వం కుట్రలు చేసే అవకాశం ఉందనే అనుమానంతో ముందుగానే లేఖ రాసి వివరాలు కోరినట్లు తెలిపారు. సమాచారం లేని కేసుల విషయంలో సాంకేతిక ఇబ్బందులు తలెత్తకుండా డీజీపీకి లేఖ రాసినట్లు చంద్రబాబు లేఖలో పేర్కొన్నారు.

# ప్రజాధనంతో కట్టిన భవనాలను తాకట్టుపెట్టే అధికారం ఎవరిచ్చారు? పురందేశ్వరి



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్** రాష్ట్రంలో తాకట్టు పెట్టడానికి ఏదీ అనర్హం కాదన్నట్టు వైకాపా ప్రభుత్వం వ్యవహరిస్తోందని భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి విమర్శించారు. గుంటూరులో జరిగిన భాజపా ప్రజాపోరు బహిరంగ సభలో ఆమె పాల్గొన్నారు. జగన్ ఏదో ఉద్ధరిస్తారని ప్రజలు నమ్మకంతో ఓట్లేసి గెలిపిస్తే ఐదేళ్లలో రాష్ట్ర ప్రజలపై రూ.12లక్షల కోట్ల అప్పుల భారం మోపారని ఆరోపించారు. రాష్ట్రంలో గనుల్ని తాకట్టుపెట్టి రూ.7వేల కోట్లు అప్పు తెచ్చారని, ఇప్పుడు రాష్ట్ర సచివాలయాన్ని కూడా తాకట్టు పెట్టారని దుయ్యబట్టారు. ప్రజల సొమ్ముతో కట్టిన భవనాలను తాకట్టు పెట్టే అధికారం ఎవరిచ్చారని ప్రశ్నించారు. నాసిరకం మద్యం ద్వారా మహిళల మంగళసూత్రాలు తెంచారని, నా ఎస్సీలు అని చెబుతూ దళిత డ్రైవర్‌ను చంపి డోర్ డెలివరీ చేశారని విమర్శించారు. వివేకా హత్యకేసులో న్యాయం జరగలేదని ఆయన కుమార్తె సునీత అడుగుతున్నారు.. జగన్ ఏం సమాధానం చెబుతారన్నారు. కార్యక్రమంలో భాజపా ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి, గుంటూరు జిల్లా నేతలు పాల్గొన్నారు

# 50 ఏళ్లకే పింఛను..

**మంగళగిరి విశ్వం వాయిస్ న్యూస్**

**మంగళగిరి జయహో బీసీ సభలో టీడీపీ అధినేత చంద్రబాబు ప్రసంగించారు. ఇవాళ జనసేన, టీడీపీ పార్టీలు సంయుక్తంగా విడుదల చేసిన బీసీ డిక్లరేషన్ ను ఈ సభకు హాజరైన వారు ప్రతి ఇంటికీ వెళ్లి గర్వంగా వివరించాలని పిలుపునిచ్చారు. ఈ బీసీ డిక్లరేషన్ ఏమీ ఆషామాషీగా తీసుకురాలేదని అన్నారు. గత మూడేళ్లుగా 153 కులాలను 56 సాధికార కమిటీలుగా విభజించి, అన్ని ప్రాంతాల్లో 800 మీటింగులు పెట్టామని వెల్లడించారు. నాయకులతో, ప్రజాసంఘాలతో మాట్లాడామని, లోకేశ్ పాదయాత్రలో గమనించిన అంశాలను కూడా అధ్యయనం చేశామని చెప్పారు.**



"జనసేన, టీడీపీ నేతలు కూర్చుని, ఒక బ్రహ్మాండమైనటువంటి, చరిత్రను తిరగరాసే బీసీ డిక్లరేషన్ ను ఇవాళ మీ ముందుకు తీసుకువచ్చాం. మీ జీవితాల్లో ఒక వెలుగు వచ్చేట్టుగా ముందుకుపోతున్నాం. ఇవాళ పవన్ కల్యాణ్ కూడా మనతో కలిసి వచ్చారు. 40 ఏళ్లుగా బీసీలకు అండగా ఉన్న పార్టీ తెలుగుదేశం. మిమ్మల్ని ఆదరించిన పార్టీ తెలుగుదేశం. ఒక్క మాటలో చెప్పాలంటే మీ డీఎన్ఏలోనే తెలుగుదేశం ఉంది. మీరు ఆ రుణం తీర్చుకోవాలి. మీకోసం పది సూత్రాలతో బీసీ డిక్లరేషన్ తీసుకువచ్చాం. ఈ ప్రభుత్వం పెన్షన్ ను దశలవారీగా పెంచింది... అదే 2019లో టీడీపీ వచ్చి ఉంటే అప్పుడే పెన్షన్ పెంచి ఉండేది. టీడీపీ-జనసేన ప్రభుత్వం రాగానే పెన్షన్ ను రూ.4 వేలు చేసే బాధ్యత తీసుకుంటాం.

నాయకత్వం అనేది రాత్రికి రాత్రే రాదు. అనునిత్యం తయారుచేస్తే తప్ప సాధ్యం కాదు. ఒక్కోసారి చాలామంది వెనుకబడి ఉంటారు... అందుకు కారణాలు విశ్లేషిస్తే... ఆర్థిక, సామాజిక, రాజకీయ వెనుకబాటుతనమేనని అర్థమవుతుంది. ఇలాంటి కారణాలతో ఎన్ని సంవత్సరాలైనా పేదరికంలో మగ్గే పరిస్థితి వస్తుంది. అందుకే మొట్టమొదటిసారిగా రాజకీయాల్లో వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్లు పెట్టాలని ఆలోచించి, ఆ మేరకు రిజర్వేషన్లు అమలు చేసి రాజకీయ నాయకులను తయారు చేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ. ఈ కార్యాచరణ తర్వాత సమర్థవంతమైన నాయకత్వం వచ్చారు. అంతేకాదు, చట్టసభల్లో బీసీలకు 33 శాతం రిజర్వేషన్లు వచ్చే వరకు మేం పోరాడుతాం. బీసీల్లో 153 కులాలు ఉన్నాయి... అన్ని కులాలకు మేం స్థానాలు ఇవ్వలేకపోవచ్చు. టీడీపీ గానీ, జనసేన గానీ ఈ విషయంలో వీలైనంత వరకు అందరికీ న్యాయం చేయడానికి ప్రయత్నిస్తాం. ఒకవేళ ఎవరికైనా మేం రాజకీయంగా ప్రాముఖ్యత ఇవ్వలేకపోతే, వారికి స్థానాలు కేటాయించలేకపోతే... అలాంటివారిని నామినేటెడ్ పోస్టుల్లో తీసుకుంటాం. ఎమ్మెల్సీలుగా, ఎంపీలుగా, కార్పొరేషన్ చైర్మన్లుగా వివిధ రంగాల్లో మిమ్మల్ని ప్రోత్సహించే బాధ్యత తీసుకుంటాం. ఒకప్పుడు ఇద్దరు పిల్లలు ఉంటే స్థానిక సంస్థల్లో పోటీ చేసే అవకాశం ఉండేది. ఇప్పుడు జనాభానే మన ఆస్తి. ఈ సందర్భంగా నేను, పవన్ కల్యాణ్ కలిసి హామీ ఇస్తున్నాం... ఎంతమంది పిల్లలు ఉన్నా ఫర్వాలేదు... స్థానిక సంస్థల్లో పోటీ చేసే అర్హత కల్పిస్తాం. పాత చట్టాన్ని రద్దు చేస్తాం. చట్టబద్ధంగా కులగణన చేయాల్సిన అవసరం ఉంది. వెనుకబడిన వర్గాలు ఎంతమంది ఉన్నారో అధ్యయనం చేయాలి. వారి ఆర్థిక పరిస్థితులు అధ్యయనం చేయాలి. వారి సామాజిక రాజకీయ స్థితిగతులను కూడా అధ్యయనం చేసి అందరికీ సముచిత స్థానం కల్పించేందుకు కృషి చేస్తాం. జనాభా దామాషా ప్రకారం ఆర్థికంగా వెనుకబడి ఉంటే ఎక్కువ ప్రాముఖ్యతనివ్వడం, సమాజంలో అందరినీ పైకి తీసుకువచ్చి ఆర్థిక అసమానతలు తగ్గించడం మా ప్రాధాన్యతాంశాలు. ముఖ్యమైన అంశం ఏమిటంటే... బీసీల రక్షణకు ప్రత్యేక చట్టం. 300 మంది బీసీలను చంపారు. కొన్ని వేల మందిపై తప్పుడు కేసులు పెట్టారు. రాజకీయంగా ఎదుగుతున్న బీసీలను అణచివేసే ధోరణికి ఈ చట్టంతో అడ్డుకట్ట వేస్తాం. ఎస్సీ, ఎస్టీలకు చట్టం ద్వారా ఎలా రక్షణ ఉందో, నా బీసీల జోలికి వస్తే ఖబడ్దార్ జాగ్రత్త అని ఈ చట్టం ద్వారా ప్రత్యేక రక్షణ కల్పిస్తాం. బీసీలు పరిశ్రమలు పెట్టాలన్నా, ఆర్థికంగా పైకి రావాలన్నా, ఆధునిక పనిముట్లు పెట్టాలన్నా ప్రోత్సహిస్తాం... ఐదేళ్లలో కనీసం రూ.10 వేల కోట్లు కేటాయిస్తాం. గతంలో మేం తీసుకువచ్చిన అన్ని విద్యా పథకాలను పునరుద్ధరిస్తాం. చంద్రన్న బీమా మళ్లీ తెస్తున్నాం. ఎవరైనా చనిపోతే మట్టి ఖర్చులే కాకుండా ఇంటికి రూ.5 లక్షలు పంపించాం. మళ్లీ నా బీసీల కోసం చంద్రన్న బీమా పథకం కింద రూ.10 లక్షలు ఇస్తాం. పెళ్లి కానుక మళ్లీ ప్రారంభిస్తాం. ఎవరు పెళ్లి చేసుకున్నా రూ.1 లక్ష ఇచ్చే బాధ్యతను టీడీపీ-జనసేన ప్రభుత్వం తీసుకుంటుంది. శాశ్వత కుల ధృవీకరణ పత్రాలు ఇస్తాం. వడ్డెరల గురించి పవన్ గారు చాలా వివరణాత్మకంగా చెప్పారు. ఆయనతో నేను ఏకీభవిస్తున్నా. వడ్డెరలు రాళ్లు కొట్టుకునేదే వృత్తిగా పెట్టుకుని, కొందరు అందులోనే ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. అలాంటి వాళ్లకు ఆ రాళ్లు కొట్టుకునే హక్కు పోగొట్టారు. వడ్డెరలను ఎస్టీల్లో చేర్చాలని సాగిస్తున్న పోరాటానికి మేం మద్దతుగా ఉంటాం. సమయం తక్కువగా ఉంది కాబట్టి నేను ఎక్కువ కులాలను ప్రస్తావించలేకపోవచ్చు. మత్స్యకారులకు నష్టం కలిగించే జీవో నెం.217 రద్దు చేస్తాం. చేనేతలకు జీఎస్టీ తొలగిస్తాం. కుమ్మరి, మేదర, గీత కార్మికులు, వాల్మీకి బోయ, ఎంబీసీ, దాసరి, బొందిలి, తూర్పు కాపు, గాండ్ల, సగర, జంగం... ఇలా కొన్ని కులాలే కాకుండా మొత్తం 153 కులాలు ఉన్నాయి. అన్నింటికి న్యాయం చేస్తాం. ప్రతి కులానికి నిధులు కేటాయించడమే కాకుండా, ఆర్థికంగా పైకి తీసుకువస్తాం. మా పోరాటం మీ కోసం... మా యుద్ధం మీకోసం, భావితరాల కోసం, పుట్టబోయే పిల్లల కోసం. ఈ రెండు పార్టీల కలయిక చారిత్రాత్మక అవసరం. ఇప్పటికే అనేక సందర్భాల్లో మా కమిట్ మెంట్ చూశారు. సూపర్ సిక్స్ కింద 6 పథకాలు ప్రకటించాం. ఇవాళ బీసీ డిక్లరేషన్ తో ముందుకొచ్చాం. అన్ని వర్గాలను, అన్ని కులాలను, అన్ని ప్రాంతాల్లో ఆదుకోవడానికి, వారికి సముచిత గౌరవం లభించేలా ఐదేళ్ల పాలనలో చిత్తశుద్ధితో వ్యవహరిస్తాం. నష్టపోయిన రాష్ట్రాన్ని మళ్లీ గాడిన పెట్టడానికి కృషి చేస్తాం... అందుకు మీరందరూ సహకరిస్తారని ఆశిస్తున్నాను" అంటూ చంద్రబాబు పిలుపునిచ్చారు.

# విశాఖనే రాజధాని..

(మొదటి పేజీ నుంచి )

ఈ ఈవెంట్?లో రాష్ట్ర మంత్రులు విడదల రజినీ, అమర్నాథ్ తోపాటు ఉన్నతాధికారులు కూడా హాజరయ్యారు. విజన్ విశాఖ పేరుతో ఆంధ్రప్రదేశ్ డెవలప్మెంట్ డైలాగ్ విత్ సీఎం అంటూ ఒక క్యూ అండ్ ఏ సెషన్?ను ఏర్పాటు చేసింది రాష్ట్ర ప్రభుత్వం. ఇందుకోసం వివిధ రంగాలకు చెందిన 2000 కి పైగా ఆహ్వానాలు పంపారు. పారిశ్రామిక వేత్తలతో పాటు టూరిజం, వైద్య, విద్య ఇలా అన్నీ రంగాలకు చెందిన ప్రముఖులు హాజరయ్యారు.

విశాఖ అభివృద్ధి పథంలో ఎలా ముందుకు సాగుతోంది, భవిష్యత్ ప్రణాళిక ఎలా ఉండబోతోందన్న దానిపై ముఖ్యమంత్రి ప్రెజెంటేషన్ ఇచ్చారు. అనంతరం ప్రధానంగా వెస్ట్ కోస్ట్?కు ముంబై ఎలానో, ఈస్ట్ కోస్ట్ కి గేట్ వే విశాఖ కాబట్టి ముంబై?ను మించిన సిటీగా మార్చాలన్న లక్ష్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం వివరించింది. అదే సమయంలో విశాఖలో తాగునీరు, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, రోడ్లు లాంటి మౌలిక సదుపాయాలకు సంబంధించి పదిహేను వందల కోట్ల రూపాయల అభివృద్ధి పనులను సీఎం జగన్ ప్రారంభించారు. వీటితో పాటు విశాఖలో ప్రస్తుతం ఉన్న జీవీఎంసీ భవనం స్థానంలో వంద కోట్లతో సువిశాలమైన భవనాన్ని ప్రభుత్వం నిర్మిస్తోంది. దానికి ముఖ్యమంత్రి జగన్ శంకుస్థాపన చేశారు. అనంతరం ఈ సమావేశంలో ప్రసంగించారు వైఎస్ జగన్.

ఎన్నికల తర్వాత తాను వైజాగ్‌లోనే ఉంటానన్నారు. వైజాగ్‌లోనే ప్రమాణస్వీకారం చేస్తానని చెప్పారు. పదేళ్లలో హైదరాబాద్, చెన్నైకు పోటీగా విశాఖను నిలపాలన్నదే తన లక్ష్యమని తెలిపారు. అమరావతి సహా రాష్ట్రంలో ఏ ప్రాంతానికీ తాను వ్యతిరేకం కాదని మరోసారి స్పష్టం చేశారు. అందుకే అమరావతిని శాసన రాజధానిగా ప్రకటించానన్నారు. కర్నూలును కూడా న్యాయ రాజధానిగా ప్రకటించినట్లు ఈ సందర్భంగా మరోసారి గుర్తు చేశారు. అమరావతి అభివృద్ధికి రూ.1లక్ష కోట్లుపైనే ఖర్చు చేయాలన్నారు. ఇవాళ లక్ష కోట్లు అనుకుంటే.. 20 ఏళ్లలో 10-15 లక్షల కోట్లు అవుతుంది. అదే వైజాగ్ విషయానికొస్తే.. బేసిక్ ఇన్‌ఫ్రా ఉంది కాబట్టి కాస్త అవసరమైన మెరుగులు దిద్ది సుందరమైన నగరంగా తీర్చిదిద్దడంతోపాటు విశాఖ మంచి రాజధాని అవుతుందని వివరించారు. ఐకానిక్ సచివాలయం, ఉద్యోగులు విశాఖ వస్తే.. మొత్తం మార్పు కనిపిస్తుందని వెల్లడించారు సీఎం జగన్. అప్పుడు దేశం మొత్తం మనవైపే చూస్తుందని చెప్పారు. ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎమర్జింగ్ టెక్నాలజీ వర్శిటీ ఇక్కడికి రావాలి.. దీంతోపాటు అత్యాధునిక సాంకేతికతపై ఇక్కడ బోధన జరగాలని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం శరవేగంగా నిర్మాణం అవుతోందని అలాగే భోగాపురానికి ఆరు లేన్ల బీచ్ కారిడార్ రోడ్ తయారవుతోందని చెప్పారు. అలాగే విద్యా విధానంలో కీలక మార్పులు తెస్తున్నామన్నారు. చదువులన్నీ జాబ్ ఓరియంటెడ్ గా ఉండాలని.. క్వాలిటీ చదువుల కోసం ప్రత్యేక కరిక్యులమ్ రూపొందిస్తున్నట్లు తెలిపారు.

# ప్రొఫెసర్ సాయిబాబా నిర్దోషి..

## బాంబే హైకోర్టు తీర్పు

**జీవిత ఖైదును రద్దు చేసిన న్యాయస్థానం**

**మావోయిస్టులతో లింకుల కేసులో అరెస్టు**

**2017లో సాయిబాబాను దోషిగా తేల్చిన సెషన్స్ కోర్టు**

**శివ శంకర్. చలువాది**



**న్యూఢిల్లీ, విశ్వం వాయిస్ న్యూస్ :**

ఢిల్లీ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్ సాయిబాబాను బాంబే హైకోర్టు నిర్దోషిగా తేల్చింది. ఆయనకు విధించిన జీవిత ఖైదును రద్దు చేసింది. ఈమేరకు మంగళవారం ఉదయం బాంబే హైకోర్టు తీర్పు వెలువరించింది. మావోయిస్టులతో సంబంధాలున్నాయనే ఆరోపణలతో మహారాష్ట్ర పోలీసులు ప్రొఫెసర్ సాయిబాబాను అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఢిల్లీలోని ఆయన నివాసంలో మావోయిస్టు సాహిత్యం దొరికిందని ఆరోపించారు. ఆయనను గడ్చిరోలి సెషన్స్ కోర్టులో హాజరుపరిచారు. 2017లో సెషన్స్ కోర్టు ఆయనను దోషిగా తేల్చి జీవిత ఖైదు విధించింది. అనారోగ్యంతో వీల్ చెయిర్ కే పరిమితమైన ప్రొఫెసర్ సాయిబాబా ప్రస్తుతం నాగ్ పూర్ జైలులో శిక్ష అనుభవిస్తున్నారు. సెషన్స్ కోర్టు తీర్పుపై ఆయన బాంబే హైకోర్టును ఆశ్రయించగా.. 2022 అక్టోబర్ 14న ప్రొఫెసర్ సాయిబాబాను నిర్దోషిగా ప్రకటించింది. సెషన్స్ కోర్టు తీర్పును కొట్టేసింది. అయితే, ఈ కేసులో మహారాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటిషన్ వేయగా.. బాంబే హైకోర్టు తీర్పును అత్యున్నత న్యాయస్థానం పక్కన పెట్టింది. మరోసారి విచారణ జరపాలని బాంబే హైకోర్టుకు సూచించింది. దీంతో మళ్లీ విచారించిన బాంబే హైకోర్టు తాజాగా మంగళవారం ప్రొఫెసర్ సాయిబాబాను నిర్దోషిగా ప్రకటిస్తూ తీర్పు వెలువరించింది.

# ఏపీలో ఇకపై ప్రతి ఏటా జూన్ 20న రెవెన్యూ దినోత్సవం

**స్వాతంత్ర్యం రాకముందు 1786 జూన్ 20న రెవెన్యూ బోర్డు ఏర్పాటు**

**238 ఏళ్ల తర్వాత ఏపీలో రెవెన్యూ డే ఏర్పాటు**

**నోటిఫికేషన్ జారీ చేసిన ఏపీ ప్రభుత్వం**



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్**

ప్రతి ఏటా జూన్ 20న రెవెన్యూ దినోత్సవాన్ని నిర్వహించాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. ఆ రోజున మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు రెవెన్యూ పరిధిలో ఉత్సవాలు నిర్వహించాలని వెల్లడించింది. ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ ప్రజలకు అందిస్తున్న సేవలు, భూ వ్యవహారాలు, వివిధ ప్రయోజనాల కోసం అందించే ధృవీకరణ పత్రాలు, నీటి పన్నుతో సహా పలు అంశాలపై అవగాహన కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. పదవీ విరమణ చేసిన రెవెన్యూ ఉద్యోగులను ఆ రోజున సన్మానించుకోవాలని సూచించింది. ఈ మేరకు అధికారిక నోటిఫికేషన్ (జీవో ఎంఎస్ నెం.81) విడుదల చేసింది.

దేశానికి స్వాతంత్ర్యం రాక ముందు ఈస్ట్ ఇండియా పాలకులు 1786 జూన్ 20న రెవెన్యూ బోర్డు ఏర్పాటు చేశారు. ఆ బోర్డు ఏర్పాటైంది జూన్ 20వ తేదీన. ఇప్పుడు 238 ఏళ్ల తర్వాత ఏపీలో రెవెన్యూ డే ప్రకటించడం విశేషం.

# బ్రహ్మాండంగా బ్రహ్మోత్సవాలు

**శ్రీశైలం విశ్వం వాయిస్ న్యూస్**

శ్రీశైలం పుణ్య క్షేత్రం లో మహా శివరాత్రి నీ పురస్కరించుకొని సావాహ్నిక దీక్షతో 11 రోజుల పాటు జరుగుతున్న బ్రహ్మోత్సవాలు ఐదవ రోజు స్వామి అమ్మవార్ల విశేష పూజలు అందుకున్నారు. యాగశాల యందు శ్రీ చండీ శివ స్వామికి ప్రత్యేక పూజాధికాలు జరిగాయి. అనంతరం లోక కళ్యాణం కోసం జపాలు పారాయణాలు చేయబడ్డాయి .మండపారాధనలు, పంచవరణార్చనలు, శివ పంచాక్షరి, నిత్యహవనాలు , రుద్రహోమం, చండీ హోమం లాంటి కార్యక్రమాలు ఆగమ శాస్త్రం ప్రకారం జరిగాయి. సాయంకాలం ప్రదోష,కాల పూజలు, జపానుష్ఠానాలు,



రుద్రపారాయణులు, హోమాలు జరిగాయి. ఈ ఈ బ్రహ్మోత్సవాలలో నిర్వహింపబడే వాహన సేవలలో బాగంగా సాయంకాలం శ్రీ స్వామి అమ్మవార్ల కు రావణ వాహన సేవ నిర్వహించారు. ఈ సేవలో శ్రీ అమ్మవారి ఉత్సవమూర్తులను అక్కమాదేవి అలంకార మండపంలో రావణ వాహనం పై వెంచెబు చేయించి ప్రత్యేక పూజలు జరిగాయి. శ్రీశైల క్షేత్ర ప్రధాన వీధులలో అంగరంగ వైభవంగా గ్రామోత్సవం ఘనంగా జరిగింది. నాదస్వరము, కోలాటం, చెక్కభజన,రాజ భటులు వేషాలు,కేరళ చండిమేళం,కొయ్య కొయ్య నృత్యం,ముంబాయ్ డోల్ థాషా ,మహిళా వీరగాసి,కన్నడ జానపద కళా ప్రదర్శన,పురుషుల వీరాగాసి,కన్నడ కళా ప్రదర్శ న, కాళిక నృత్యం,జాంజ పథక్,జాన పద పగటి వేషాలు,గొరవ నృత్యం,బుట్ట బొమ్మలు,తప్పెట విందు,జీరప్ప డోలు,నందికొల సేవ,ఢమరుకం, చిరుడలు,శంఖం, పిల్లన గ్రోవి,డోలు విన్యాసం,తదితర కళారూపాలను గ్రామోత్సవంలో ప్రదర్శించారు. నిత్య కలారాధన వేదిక వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. తిరుపతి జిల్లాకు చెందిన శ్రీ శ్రీనివాస దనశ్రీ వారి బృందం వారు మరియు హైద్రాబాద్ కు చెందిన నాగ దుర్గ వారు సాంప్రదాయ నృత్యం నిర్వహించారు. అలాగే చీమకుర్తి బాలయోగి బృందం,తెనాలి నేరెళ్ళ వరలక్ష్మి కల్యాణి వారి బృందం,భక్తిరంజని కార్యక్రమాలు నిర్వహించారు. పుష్కరణి భ్రామరి కళా వేదిక నందు విశాఖ పట్నం నకు చెందిన యం,శ్రీ సాయి ప్రియ బృందం,సాంప్రదాయ నృత్య కళా ప్రదర్శన చేశారు. విజయ నగరం నకు చెందిన శ్రీ బీ అర్ వి ఎస్



పవన్ కుమార్ చరణ్,శ్రీ గురునారాయణ సంగీత కళా పీఠం,సినీ నేపథ్య గాయకులు భక్తి సంగీత గానం చేశారు. శివ దీక్ష శిబిరాల్లో గుంటూరు కు చెందిన మాధవ రావు బృందం మోహిని భస్మాసుర నాటకం నిర్వహించారు. దోర్నాల కు చెందిన బీ.కోటి వీరమాచారి బృందం వారు శ్రీ భక్తి మార్కండేయ నాటకం భక్తులను ఎంగానో ఆకట్టుకున్నాయి

# ఎడిటర్ వాయిస్

## ఉదారవాద విధానాల వల్లే మురికివాడలు

నగరాల మధ్య అసమానతలు కూడా వేగంగా పెరుగుతున్నాయి. అభివృద్ధి చెందిన దేశాలలో మెగా సిటీలు, అభివృద్ధి చెందుతున్న దేశాలలో మెట్రోలు, చిన్న నగరాల మధ్య అంతరమూ పెరుగుతోంది. ఏ విధమైన ప్రణాళిక లేకుండా అభివృద్ధి చెందుతున్న ద్వితీయ శ్రేణి నగరాల అంచులలో పేదలు ఎక్కువగా నివసిస్తున్నారు. పని వెతుక్కుంటూ ఇక్కడికి వచ్చే వలస కూలీలు స్వచ్ఛమైన నీరు, వెలుతురు, మంచి మరుగుదొడ్లు లేని మురికివాడల్లో తల దాచుకొంటున్నారు. కొంచెం స్థిరమైన ఆదాయం ఉన్నవారు మంచి స్థలాల కోసం చూస్తారు. అభివృద్ధి చెందుతున్న దేశాల్లోని ప్రభుత్వాలు ప్రణాళికాబద్ధంగా బాధ్యతల నుంచి తప్పుకుంటున్న నేటి పరిస్థితుల్లో పేదల నివాసాలు అత్యంత దుర్భరమైన వాతావరణంలో వుంటున్నాయి. అసమానతలు రాజ్యమేలుతున్న ఈ ప్రపంచంలో పేదలు ఎక్కువగా ఎక్కడ నివసిస్తున్నారనే ప్రశ్నకు సమాధానం పల్లెలే. కానీ అందుబాటులో ఉన్న గణాంకాల ప్రకారం, 2035 నాటికి పట్టణాల్లోని మురికివాడలని చెప్పుకోవాల్సి వస్తుంది. 2030 నాటికి 200 కోట్ల మంది ప్రజలు పట్టణ మురికివాడలలో నివసిస్తారు. ఐక్యరాజ్యసమితి అంచనాల ప్రకారం, ప్రపంచంలోని పట్టణ పేదలలో సగం మంది మురికివాడల్లోనే నివసిస్తున్నారు. 1980వ దశకంలో ప్రారంభమైన నయా ఉదారవాద విధానాల కారణంగా అసమానతలు తీవ్రరూపం దాల్చాయి. ఇది మురికివాడల విస్తరణకు, అక్కడ నివసించే వారి సంఖ్య పెరుగుదలకు ఆజ్యం పోసింది. ఆధునిక పెట్టుబడిదారీ విధానం పట్టణ–కేంద్రీకృత ప్రత్యేకించి మెగా సిటీ–కేంద్రీకృత అభివృద్ధి నమూనాను ముందుకు తెచ్చింది. పెట్టుబడిదారీ విధానం అత్యున్నత రూపమైన నయా ఉదారవాద విధానాలు నిర్దేశించిన అభివృద్ధి నమూనా దేశంలో ప్రచ్ఛన్న నిరుద్యోగితను, వలసలను పెంచింది. పల్లెల్లో సామాన్యులు, ఆకలితో అలమటిస్తున్న జనం పని వెతుక్కుంటూ తమ పెట్టెలు, మంచాలు తీసుకొని నగరాలకు వెళ్లడం నేడు అన్ని దేశాల్లోనూ కనిపించే సాధారణ దృశ్యం. పట్టణాల వృద్ధి వేగం పెరిగింది. 1950లో 10 లక్షల కంటే ఎక్కువ జనాభా ఉన్న నగరాలు 86 ఉండగా, 2015 నాటికి అది 550కి పెరిగింది. 1950 నుండి జనాభా పెరుగుదలలో మూడింట రెండొంతుల మంది నగరాల్లోనే నివసిస్తున్నారు. పట్టణ జనాభా కూడా అపూర్వమైన స్థాయిలో పెరుగుతోంది. నగరాల్లో ప్రతి వారం సుమారు 10 లక్షల మంది జన్మిస్తున్నారు.

పట్టణాలకు వలస వెళ్లే వారి సంఖ్య కూడా దాదాపు అంతే. గత మూడు దశాబ్దాల్లో పట్టణ కార్మికుల సంఖ్య రెట్టింపు అయింది. 1910లో లండన్ నగరం 1800లో ఉన్నదానికంటే ఏడు రెట్లు పెద్దది కాగా, ఢాకా నగరం 1950లో ఉన్నదాని కంటే 40 రెట్లు పెద్దదైంది.

నగరాల మధ్య అసమానతలు కూడా వేగంగా పెరుగుతున్నాయి. అభివృద్ధి చెందిన దేశాలలో మెగా సిటీలు, అభివృద్ధి చెందుతున్న దేశాలలో మెట్రోలు, చిన్న నగరాల మధ్య అంతరమూ పెరుగుతోంది. ఏ విధమైన ప్రణాళిక లేకుండా అభివృద్ధి చెందుతున్న ద్వితీయ శ్రేణి నగరాల అంచులలో పేదలు ఎక్కువగా నివసిస్తున్నారు.

పని వెతుక్కుంటూ ఇక్కడికి వచ్చే వలస కూలీలు స్వచ్ఛమైన నీరు, వెలుతురు, మంచి మరుగుదొడ్లు లేని మురికివాడల్లో తల దాచుకొంటున్నారు. కొంచెం స్థిరమైన ఆదాయం ఉన్నవారు మంచి స్థలాల కోసం చూస్తారు.

అభివృద్ధి చెందుతున్న దేశాల్లోని ప్రభుత్వాలు ప్రణాళికాబద్ధంగా బాధ్యతల నుంచి తప్పుకుంటున్న నేటి పరిస్థితుల్లో పేదల నివాసాలు అత్యంత దుర్భరమైన వాతావరణంలో వుంటున్నాయి.ప్రపంచంలోని అతి పెద్ద మురికివాడలలో ఒకటి మహారాష్ట్రలోని ధారావి. ఇక్కడ 2.39 చదరపు కిలోమీటర్ల పరిధిలో 10 లక్షల మందికి పైగా ప్రజలు నివసిస్తున్నారు. జనసాంద్రత చదరపు కిలోమీటరుకు 2.77 లక్షలు. బ్రిటిష్ వలస పాలనలో 1884లో ధారవి ఏర్పడింది. బొంబాయిలో అప్పట్లో నెలకొల్పబడిన నేత కర్మాగారాలు, చర్మకారుల పరిశ్రమలు, ఇతర పరిశ్రమలలో పని చేయడానికి వచ్చిన కూలీలకు ధారవిలో అతి తక్కువ ధరకే వసతి దొరికేది. మిగతా మురికివాడల కథలూ దాదాపు ఇలాగే ఉంటాయి.వ్యవసాయంలో సరళీకరణ విధానాలను అమలు చేయడంతో నగరాలకు వలసలు తీవ్రంగా పెరిగాయి. రాయితీలను దశలవారీగా రద్దు చేసి, ధరల నియంత్రణను మార్కెట్ శక్తులకు వదిలేయడంతో అది వ్యవసాయంలో స్తబ్దతకు దారితీసింది.

దిగుమతులపై ఆంక్షల ఎత్తివేత వల్ల అనేక వ్యవసాయ ఉత్పత్తులకు పెద్ద దెబ్బ తగిలింది. దీంతో గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు గణనీయంగా తగ్గిపోయాయి. మనుగడ సాగించడానికి 'నగరాలకు వెళ్లడం' తప్పనిసరి అయింది.

అప్పుల ఊబిలో కూరుకుపోయిన ప్రభుత్వాలు ఒక్కొక్కటిగా ఐఎమ్ఎఫ్ సిఫార్సులకు అనుగుణంగా సంస్కరణలను అమలు చేయవలసి వచ్చింది. అభివృద్ధి చెందుతున్న దేశాల్లోని ప్రభుత్వాలు గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయం, మౌలిక సదుపాయాల అభివృద్ధిని నిర్లక్ష్యం చేశాయి. లాటిన్ అమెరికా, ఆఫ్రికాలలో రైతులను ఆధునీకరించే ప్రణాళికలు విడిచిపెట్టేశారు. అన్ని స్థానిక రక్షణలను రద్దు చేయడంతో, పేద రైతులు కరువులు, వరదలు, ధరల హెచ్చుతగ్గులతో కుదేలవుతున్నాయి. కంబోడియాలో 60 శాతం మంది చిన్నకారు రైతులు తమ భూములను అమ్ముకుని, వైద్యం కోసం చేసిన అప్పులు తీర్చేందుకు నగరాలకు వెళ్లాల్సి వచ్చింది. వ్యవసాయ సంక్షోభం, అది సృష్టించిన ఆర్థిక పతనం అంతర్యుద్ధాలకు దారితీసింది. ఆఫ్రికాలోని అనేక ప్రాంతాలలో వ్యవసాయం పూర్తిగా నాశనమైంది. ఈ విధంగా సృష్టించబడిన తీవ్ర పేదరికం కారణంగా మురికివాడలు పెరిగాయి.

సామాజిక శాస్త్రవేత్తలు 19వ శతాబ్దపు మురికివాడలను పారిశ్రామికీకరణ ఉప–ఉత్పత్తిగా భావించారు. అభివృద్ధి చెందుతున్న దేశాలలో నేటి మురికివాడల పెరుగుదల పేదరికం, వ్యవసాయ క్షీణత కారణంగా ఏర్పడినదే.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

## ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మరోకసారి గెలిపించి వైకాపా ప్రభుత్వాన్ని మరోసారి అధికారంలోకి తెచ్చుకోవాలి



**పి.గన్నవరంవిశ్వం వాయిస్ న్యూస్**

వైకాపా ప్రభుత్వాన్ని మరోసారి రాష్ట్రంలో అధికారంలోకి తెచ్చేందుకు వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరో నెల రోజులపాటు కష్టపడి పని చేయాలని గోదావరి జిల్లాల వైకాపా కోఆర్డినేటర్, రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి సూచించారు. ఈ మేరకు ఆయన పి.గన్నవరం మండలంలోని చాకలి పాలెం గ్రామంలో నిర్వహించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వ హయాంలో సీఎం జగన్ గత ఐదేళ్లుగా పేద ప్రజలకు చేస్తున్న మంచిని ప్రజలకు వివరించి వచ్చే ఎన్నికలలో వైకాపాను గెలిపించేందుకు కృషి అదే తరుణంలో వచ్చే ఎన్నికలలో జగన్ ముఖ్యమంత్రి కాకపోతే జరిగే నష్టాన్ని కూడా ప్రజలకు వైకాపా కార్యకర్తలు వివరించాలన్నారు. అదేవిధంగా పి.గన్నవరం నియోజకవర్గం నుండి వైకాపా అసెంబ్లీ అభ్యర్థిగా విప్పర్తి వేణుగోపాలరావు పోటీ చేస్తారని ఆయనను గెలిపించుకునేందుకు వైకాపా కార్యకర్తలు అందరూ సిద్ధం కావాలని అన్నారు. పి. గన్నవరం నియోజకవర్గంలో తెలుగుదేశం, జనసేన పార్టీలు కలిసి పోటీ చేస్తున్నప్పటికీ వైకాపా గెలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్, రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్ చంద్రబోస్, అమలాపురం ఎంపీ చింతా అనురాధ, రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు, మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు, నియోజకవర్గ వైకాపా ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.




### రోజూ ఈ సమయంలో తింటే చాలు.. నెల రోజుల్లో

## ఫిట్ అండ్ స్లిమ్ బాడీ మీ సొంతం



ఇటీవలి కాలంలో అధిక బరువు ప్రధాన సమస్యగా మారింది. బరువు తగ్గించేందుకు చాలా రకాల ప్రయత్నాలు చేసి విఫలమౌతుంటారు. వ్యాయామం చేస్తుంటారు. డైటింగ్ పాటిస్తుంటారు. ఎన్ని చేసినా బరువు మాత్రం తగ్గదు. దీనికి కారణం లేకపోలేదు. కేవలం హెల్తీ ఫుడ్ ఒక్కటే కారణం కాదంటున్నారు ఆరోగ్య నిపుణులు. తినే సమయం కూడా ప్రభావం చూపిస్తుందంటారు. అందుకే మీరు క్రమం తప్పకుండా తినే బ్రేక్‌ఫాస్ట్, లంచ్, డిన్నర్ అన్నీ సమయంలో ఉండాలి. అధిక బరువు లేదా స్థూలకాయం అనేది వివిధ రకాల అనారోగ్య సమస్యలకు కారణమౌతుంది. ముఖ్యంగా అధిక రక్తపోటు, మధుమేహం, గుండె వ్యాధులు, కొలెస్ట్రాల్ వంటివి స్థూలకాయం కారణంగా ఉత్పన్నమౌతుంటాయి. వర్క్ ఫ్రం హోం కల్చర్ పెరగడంతో శారీరక శ్రమ లోపించి ఈ సమస్య మరింత పెరిగింది. ముఖ్యంగా కడుపు పెద్దదిగా ఉండి చాలా అసౌకర్యంగా కన్పిస్తుంటారు. చాలామంది వ్యాయమం చేయమనో లేదా హెల్తీ ఫుడ్ తినమనో చెబుతుంటారు. కానీ అసలు విషయం ఏంటంటే ఈ రెండూ సరిపోవు. హెల్తీ ఫుడ్ తినడం ఒక్కటే కాదు..సరైన సమయంలో తీంటున్నామా లేదా అనేది ముఖ్యం. అంటే సమయానికి తినడం చాలా అవసరం. సరైన సమయానికి బ్రేక్‌ఫాస్ట్, లంచ్, డిన్నర్ పూర్తయిపోవాలి. అప్పుడే అధిక బరువు నియంత్రణలో ఉంటుంది. సమయపాలన పాటిస్తేనే శరీరం ఫిట్ అండ్ స్లిమ్‌గా ఉంటుంది. ప్రముఖ ఆయుర్వేద వైద్య నిపుణుల ప్రకారం భోజనం చేశాక ఎంతసేపు మీరు యాక్టివ్‌గా ఉంటే అంతసేపూ కేలరీలు కరుగుతుంటాయి. అలా కాకుండా భోజనం చేసిన వెంటనే లేదా కాస్సేపటికే విశ్రాంతి ఉంటే మాత్రం నడుము లేదా పొట్ట చుట్టూ కొవ్వు పేరుకుపోతుంది. అందుకే భోజనం చేసిన తరువాత కనీసం 3 గంటలు ఆగి నిద్రపోవడం అన్నింటికంటే మంచిది. నిద్రకు చాలా సేపు ముందే భోజన ప్రక్రియ పూర్తయిపోవాలి. ఎందుకంటే నిద్రించడానికి ముందు శరీరం మెలటోనిన్ విడుదల చేస్తుంది. మెలటోనిన్ విడుదలయ్యే సమయానికి భోజనం తినేయాలి. తిన్న వెంటనే నిద్రపోవడం చేస్తే స్థూలకాయం తప్పదు. అందుకే నిపుణులు కొన్ని వేళలు సూచిస్తున్నారు. ఉదయం బ్రేక్‌ఫాస్ట్ ఎప్పుడూ 7 గంటలకు పూర్తి చేసేయాలి, గరిష్టంగా అంటే 7.30 గంటలకు పూర్తవాలి. ఇక మద్యాహ్నం భోజనం 12.30 గంటలకు లేదా 1 గంటకు అయిపోవాలి. ఇక రాత్రి భోజనం ఎట్టి పరిస్థితుల్లోనూ 7 గంటలకు పూర్తవాలి. అలా చేస్తేనా 3 గంటల తరువాత నిద్రించినా ఉదయం 6 గంటల వరకూ లేచిపోవచ్చు. అప్పుడే 7–8 గంటల రాత్రి నిద్ర ప్రశాంతంగా ఉంటుంది. అంతేకాకుండా ఉదయం బ్రేక్‌ఫాస్ట్ , మద్యాహ్నం లంచ్, రాత్రి డిన్నర్ చేసిన వెంటనే కనీసం 7 నిమిషాలు లైట్ వాక్ ఇంట్లో లేదా పెరట్లో లేదా అటూ ఇటూ తిరగడం అలవాటు చేసుకోవాలి. ఇలా ఈ పద్ధతులు పాటిస్తే కచ్చితంగా స్థూలకాయం తగ్గడమే కాదు ఫిట్ అండ్ స్లిమ్ బాడీ మీ సొంతమౌతుంది.



## ఎలుకల బెడద ఎక్కువగా ఉందా?

### అయితే, ఈ సింపుల్ చిట్కాలతో చెక్ పెట్టండి ..!

సాధారణంగా ప్రతి ఒక్కరి ఇళ్లలో ఎలుకల బెడద కామన్‌గానే ఉంటుంది. ఇంట్లో ఎలుకలు చేసే హంగామా మామూలుగా ఉండదు. ఇంట్లోని వస్తువులు, బట్టలు,బొమ్మలు, తినే పదార్థాలు ఏదీ వదలకుండా ఎలుకలు పాడుచేస్తుంటాయి. ఎలుకల బెడద వదిలించుకోవడానికి చాలా మంది చాలా రకాల ప్రయత్నాలు చేస్తుంటారు. ఈ క్రమంలో కొన్ని కొన్ని సందర్భాల్లో చిన్న పిల్లలు తెలియక ఎలుకల కోసం పెట్టిన బిస్కెట్లు వంటివి తినటం వల్ల ప్రమాదాలు జరుగుతుంటాయి. అలాగే, కొందరు కొన్ని రకాల మెడిసిన్స్ వాడటం వల్ల పెద్దవాళ్లు కూడా అనారోగ్యానికి గురవుతుంటారు. అయితే మీ ప్రాణాలకు హాని కలగకుండా ఎలుకలను ఇంటి నుంచి వెళ్లగొట్టే చిట్కాలు కొన్ని ఉన్నాయి. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం..

**ఆముదం:** ఎలుకలను ఇంట్లో నుండి దూరంగా ఉంచడంలో ఆముదం చాలా సహాయపడుతుంది. ముందుగా ఆముదం గింజలను గ్రైండ్ చేసి పొడి చేసుకోవాలి. తర్వాత ఈ పొడిని ఏదైనా పిండితో కలిపి బంతిలా చేసుకోవాలి. ఎలుకలు తరచుగా ఉండే ప్రదేశాలలో ఆ చిన్న గుళికలను ఉంచండి. వీటిని తింటే ఎలుకలు ఇంట్లో నుంచి పారిపోతాయి.

**నాఫ్తలీన్స్ గుళికలు:** కర్పూరంలా కనిపించే ఈ నాఫ్తలిన్ మాత్రలు ఎలుకలకు నచ్చవు. నాఫ్తలిన్ బాల్స్ వాసన చూస్తే ఎలుకలు పారిపోతారు. నాఫ్తలీన్ బాల్స్ ను క్రష్ చేసి, పిండిలో కలపాలి. ఇప్పుడు నీళ్లు పోసి మెత్తని ముద్దలా చేసుకోవాలి. దీని తర్వాత ఇంట్లోని మూలల్లో ఈ పిండిముద్దలు పెడితే ఎలుకలు పారిపోతాయ్. నాఫ్తలిన్ వాసన చూసి ఎలుకలు ఇంటి నుంచి వెళ్లిపోతాయి.



**బేకింగ్ సోడా– పిప్పరమింట్:** ఎలుకలను వదిలించుకోవడానికి మరొక మార్గం ఉంది. బేకింగ్ సోడా, పిప్పరమింట్. ముందుగా ఒక కప్పు మైదా తీసుకోండి. దానికి పిప్పరమింట్ ఆయిల్, బేకింగ్ సోడా వేసి కలపాలి. ఈ పిండితో చిన్న చిన్న ముద్దలు తయారు చేసి ఇంట్లో ఎలుకలు వచ్చే ప్రదేశాల్లో ఉంచండి. ఇలా చేస్తే ఎలుకలు పారిపోతాయి. అలాగే, మరికొన్ని చిట్కాలు కూడా ఎలుకల్ని తరిమికొట్టేందుకు ఉపయోగపడతాయి. ఉల్లిపాయలను రెండుగా చీల్చి పెడితే ఘాటు వాసనకు ఎలుకలు ఆ దరిదాపుల్లోకి కూడా రావట. పుదినా నూనెను ఇంటి మూలల్లో చల్లితే ఆ ఘాటు వాసనకు ఎలుకలు రాకుండా పారిపోతాయి.. అలాగే లవంగాలు, మిరియాలను పొడిగా చేసి ఎలుకలు తిరిగే ప్రదేశాల్లో చల్లితే ఈజీగా బయటకు పారిపోతాయి. ఒక క్లాత్‌లో కొద్దిగా కారం మూట కట్టి ఎలుకలు ఉన్న దగ్గర పెడితే మంచి ఫలితం ఉంటుంది.



## ఆటోనగర్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం- జక్కంపూడి.

### ఆటో కార్మికులకు స్థలాలు పంపిణీ.

**కోరుకొండ విశ్వం వాయస్ న్యూస్:** మండలంలోని జంబుపట్నం గ్రామంలో ఆటో కార్మికుల కోసం ఆటోనగర్ ఏర్పాటు చేసి అన్ని రిపేర్లు ఇక్కడే జరిగేలా చర్యలు తీసుకుంటామని వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు రాజానగరం శాసనసభ్యులు జక్కంపూడి రాజా అన్నారు. మంగళవారం జంబుపట్నం గ్రామంలో ఆటోనగర్ ఏర్పాటు చేసి అన్ని వసతులు సమకూర్చడానికి సేకరించిన నాలుగు ఎకరాలు భూమిలో సుమారు 115 మంది ఆటో కార్మికులకు శాసనసభ్యులు జక్కంపూడి రాజా చేతుల మీదుగా ఇళ్ల పట్టాలు అందజేశారు. ఈ సందర్భంగా రాజా మాట్లాడుతూ దేవి వెంకట మణిసాయి ఆటో వర్కర్స్ యూనియన్ కార్మికుల కోసం ఆటోనగర్ ఏర్పాటు చేయడానికి హామీ ఇచ్చానని హామీలో భాగంగా అన్ని వసతులు ఏర్పాటు చేయడానికి కట్టుబడి ఉన్నానని, ఆటో కార్మికులకు ఇళ్ల స్థలం పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కర్రి నాగేశ్వరరావు,వుల్లి సూర్యకుమారి బుజ్జిబాబు,వుల్లి అప్పన్న దొర, నాగా సత్యనారాయణ, అడపా కనకరాజు, గణేషుల పోసియ్య, కడియాల పాపారావు, తోరాటి సత్య ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ఒరిస్సా వలస కార్మికుడి మృతిపై నిజం తెలియాలి

**విశ్వం వాయిస్ న్యూస్ అమలాపురం టౌన్**

ఒరిస్సా వలస కార్మికుడు మృతికి కారణాలు వెలికి తీసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి బాధితు కుటుంబానికి న్యాయం చేయాలి సిపిఎం డిమాండ్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం రూరల్ మండలం తాండపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఆక్వా చెరువులు వద్ద మృతి చెందిన వరిస్సా కు చెందిన సందీప్( 23సం) అనే యువకుడు మరణించాడు ఇంటికి వెళ్తాను అని చెప్పిన ఫిబ్రవరి 29తేదీ నుండి యువకుడు కనబడడంలేదని ఈరోజు శవంగా కనిపించడం తో పలు గ్రామస్తులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు పోలీసులు అన్ని కోనాలనుండి విచారణ జరిపి యువకుడి మరణానికి కారణాలను వేలికి తీయాలని సిపిఎం డిమాండ్ చేసింది ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరావు ఒక పత్రికా ప్రకటన విడుదల చేసారు పప్పుల రామకృష్ణారావు అనే ఆక్వా రైతు చెరువుల వద్ద పనిచేయడానికి ఒరిస్సా నుంచి ఈ కార్మికుడు వలస వచ్చినట్టు తెలుస్తుందని బాధిత కార్మికుడికి మరణానికి ఆక్వా చెరువు యజమాని బాధ్యత వహించాలని కారెం వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు ఫిబ్రవరి 29 నుండి ఒరిస్సా యువకుడు కనపడకపోవడంతో చెరువుల యజమాని ఇప్పటికే పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇచ్చి ఉండాల్సిందని ఎందుకు కంప్లైంట్ ఇవ్వలేదు ఆ కోణంలో కూడా పోలీసులు విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు పోలీసులు తక్షణం అన్ని కోణాల నుండి ఎంక్వయిరీ చేసి కార్మికుడి మరణానికి కారణమైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు ప్రభుత్వం బాధ్యత కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలని డిమాండ్ చేసారు

## శిథిలావస్థదశలో పశువైద్య శాల





**బిక్కవోలు విశ్వం వాయిస్ న్యూస్**

తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామం లో పశువుల వైద్యం కోసం ఎప్పుడు అందుబాటులో ఉండే ప్రభుత్వ పశువైద్య శాల శిదిలావస్థ కి చేరుకొంటూనది. ఇక్కడ గ్రామం లో పాడి రైతులు లు తమ పశువులు ని హాస్పిటల్ కి వైద్యం నిమిత్తం తీసుకురావడం ప్రభుత్వవైద్యులు వాటికి చికిత్స చెయ్యడం జరుగుతుంది. కొన్ని సంవత్సరం లు నుండి ఈ బిల్డింగ్ ఇలా నే ఉంది గ్రామం లో అనేక అభివృద్ధి కార్యక్రమం లు జరుగుతున్న ఈ పశు వైద్య శాల వైపు మాత్రంఎవరు చూడడం లేదు బిల్డింగ్ స్లాప్ పూర్తి గా పగిలిపోయి ఊసలు బయట కి వచ్చి ఏ క్షణాన పడిపోతుందా అన్నట్టు గా మారింది అని గ్రామం లో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. పూర్వం నుండి పాడి రైతులు అందరూ తమ పశువులు ని పెంపుడు జంతువులు ని ఈ హాస్పిటల్ కి తీసుకొని వచ్చి వైద్యం చేయిస్తుంటారు వచ్చినప్పుడు ప్రతీ సారి రైతులు ఇక్కడ శిదిలావస్థ దశ లో ఉన్న ఈ హాస్పిటల్ చూసి భయబ్రాంతులకు గురి అవుతున్నారు. ఈ బిల్డింగ్ పూర్తి గా నిర్మాణం చేసి గ్రౌండ్ పరిశుభ్రత గా మార్చి బోర్డు ఏర్పాట్లు మరియు పాడి రైతు లు కూర్చోవడానికి బల్లలు. ఇంకా పశువులు వైద్యనికి అవసరం అయినా ఆధునిక పరికరాలు ఏర్పాట్లు చెయ్యాలి అని రైతులు ప్రభుత్వ అధికారులని, నాయకుల్ని కోరుతూ ఈ విషయాన్ని స్థానిక శాసనసభ్యులు దృష్టికి తీసుకెళ్లి వీలైనంత తొందరగా ఈ సమస్య పరిష్కరిస్తారని కోరుకుంటున్నారు

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

బుధవారం 06 మార్చి 2024

04

www.viswamvoice.com


## మీ సమిష్టి ఆశీర్వాదం...

# వై.కా.పా.కు అఖండ విజయం

**మహిళలే జగనన్న స్టార్ క్యాంపెయినర్లు**

**20,000 మందితో ప్రత్తిపాడులో వై.కా.పా. సభ**

**'మేము సిద్ధం ప్రత్తిపాడు నియోజకవర్గం' విజయం**

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్**

2024 శాసనసభ ఎన్నికల్లో కూడా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాధించేలా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు అందరూ సమిష్టిగా ఆశీర్వదించాలని కాకినాడ పార్లమెంటు నియోజకవర్గం వై.కా.పా. నేతలు కోరారు. మీరందించే విజయంతో స్వర్గీయ వైఎస్ రాజశేఖరరెడ్డిని మరపించే విధంగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం సుపరి పాలనను అందిస్తుందని నేతలు భరోసా ఇచ్చారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం కేంద్రం ప్రత్తిపాడులో నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సుమారు 20,000 మంది ప్రజానీకంతో "మేము సిద్ధం ప్రత్తిపాడు నియోజకవర్గం" పేరుతో మంగళవారం సాయంత్రం 5 గంటలకు నిర్వహించిన బహిరంగ సభలో ఎమ్మెల్సీ అనంత ఉదయ భాస్కర్, కాకినాడ పార్లమెంటు అభ్యర్థి చలమలశెట్టి సునీల్, నియోజకవర్గం పార్టీ ఇంఛార్జి వరుపుల సుబ్బారావు సభికులను ఉద్దేశించి ప్రసంగించారు.



2014 ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అన్నింటినీ తుంగలోకి తొక్కేసిన చంద్రబాబును, తెలుగు దేశం పార్టీని మన రాష్ట్రం నుంచి తరిమి కొట్టాలని అనంత ఉదయ్ భాస్కర్ బాబు పిలుపు నిచ్చారు. రాష్ట్రంలో మళ్ళీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయం సాధించేందుకు, చలమలశెట్టి, వరుపుల విజయానికి ప్రజలు అందరూ విశేషంగా కృషి చేయాలని ఎమ్మెల్సీ ఉదయ్ భాస్కర్ పిలుపు నిచ్చారు. రాష్ట్రంలో మహిళాభివృద్ధి, మహిళా సంక్షేమం బాగా జరిగిందని, రాష్ట్ర ముఖ్యమంత్రికి మహిళలే ఈ ఎన్నికల స్టార్ క్యాంపెయినర్లని చలమలశెట్టి సునీల్ పేర్కొన్నారు. ఆతన తన ఎన్నికల ప్రణాళికను సభికులకు వివరించారు. ప్రత్తిపాడు నియోజకవర్గం నుంచి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున వరుపుల సుబ్బారావుకు మాత్రమే ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం ఇస్తే గెలుస్తారని మీరందరూ చెప్పిన విధానాన్ని బట్టి మిమ్మల్ని అందరినీ ఇక్కడ చూస్తున్నా. మీ అందరికీ కృతజ్ఞతలు తెలుపు కుంటున్నాను అని వరుపుల అన్నారు. కాకినాడ పార్లమెంటు స్థానం నుంచి ఎంపీ అభ్యర్థి సునీల్ కు, ప్రత్తిపాడు నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా నాకూ అత్యధిక ఓట్లేసి భారీ ఆధిక్యంతో విజయం చేకూర్చాలని మిమ్మల్ని అందరినీ కోరుకుంటున్నానని వరుపుల సుబ్బారావు విజ్ఞప్తి చేశారు. ఇంకా కొందరు ఔత్సాహికులు ప్రసంగించారు.



శంఖవరం ఎంపీపీ పర్వత రాజబాబు ముందుగా నడుస్తుంటే మేళ, తాళ, డప్పు సంగీత వాయిద్యాలతో ఘన స్వాగతం పలుకుతూ ముగ్గురు నేతలకు భారీ గజ మాలను వేసి సత్కరించి, సభా వేదిక ప్రాంగణానికి సాదరంగా తోడ్కొని వచ్చారు. నియోజకవర్గంలో వరుపుల ఇంఛార్జి నేతృత్వంలో తొలి సారిగా అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన ఈ సభకు వేలాదిగా తరలి వచ్చి, సభను విజయవంతం చేసిన ప్రజలు అందరికీ నేతలు అందరూ కృతజ్ఞతలు తెలిపారు.

సభా వేదికపైకి లెక్కకు మించి చేరుకోడం సభా నిర్వహణ లోపానికి సాక్షిగా నిలిచింది. శ్రోతలకు కర్ణపేయంగా, అర్థవంతంగా వినిపించాల్సిన నేతల సందేశాలు కాస్తా మైక్ సౌండ్ నిర్వహణా లోపం వలన కొంత వరకూ అర్థం కాకుండా పోయాయి. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు నరాల శ్రీనివాసరావు, జిల్లా పార్టీ వైఎస్సార్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ కార్యదర్శి డాక్టర్ యడ్ల సత్యనారాయణ, ప్రత్తిపాడు ఎంపిపి గొల్ల కాంతి సుధాకర్, జెడ్పీటీసీ సభ్యురాలు బెహరా రాజేశ్వరి, ఏలేశ్వరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు వరుపుల సత్యసూరిబాబు, ప్రత్తిపాడు అడ్వకేట్ బెహరా లక్ష్మీప్రసన్న, రౌతులపూడి వ్యవసాయ సహకార సంఘం సభ్యులు బండారు భైరాగి, పార్టీ సోషల్ మీడియా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.



## రానున్న ఎన్నికల సమయంలో

# కేంద్ర పోలీసు దళాలు

**జిల్లా పోలీసులు సమన్వయంగా పని చేయాలి**

**జిల్లా ఎస్పి ఎస్. శ్రీధర్ ఐ పి యస్ కొత్తపేట డీఎస్పీ**

**మార్చి 5.విశ్వం వాయిస్ న్యూస్**

సార్వత్రిక ఎన్నికలు-2024 నేపథ్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాకు చేరుకున్న కేంద్ర పోలీసు బలగాలు జిల్లా ఎస్పి ఎస్. శ్రీధర్ ఐ పి యస్ పర్యవేక్షణలో కొత్తపేట డీఎస్పీ ఆధ్వర్యంలో ఎన్నికల విషయమై ప్రజలకు భరోసా కల్పించుటకు కేంద్ర పోలీసు బలగాల ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును స్వేచ్ఛగా నిర్భయంగా వినియోగించుకోవాలి జిల్లా ఎస్పి అన్నారు రానున్న ఎన్నికల సమయంలో కేంద్ర పోలీసు దళాలు, జిల్లా పోలీసులు సమన్వయంగా పని చేయాలి.రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాకు కేంద్ర పోలీసు బలగాలు చేరుకున్నాయి. ఎన్నికలు సజావుగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీసు దళాలు, జిల్లా పోలీసులు సమన్వయంగా పని చేయాలని జిల్లా ఎస్పీ యస్ శ్రీధర్ పేర్కొన్నారు. కేంద్ర పోలీసు దళాలు జిల్లాకు వచ్చిన సందర్భంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఈ రోజు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని కొత్తపేట పోలీసు సబ్ డివిజన్ పరిధిలలోని సమస్యాతకంగా పోలింగ్ స్టేషన్ లు, సమస్యత్మగా గ్రామాలలో స్థానిక పోలీసులు కేంద్ర బలగాలు సంయుక్తంగా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించి ప్రజలకు భరోసా కల్పిస్తున్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ స్పందిస్తూ జిల్లా యొక్క భౌగోళిక పరిస్థితులు, అసెంబ్లీ ,పార్లమెంటు స్థానాలు తదితర అంశాలపై పోలీసు బలగాలు అవగాహన కలిగి ఉండాలని తెలియజేసారు. ఎన్నికలు సజావుగా,ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు అధికారులు,సిబ్బంది అత్యంత పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఒక టీం లాగా సమన్వయం చేసుకొని ఎన్నికలు విధులు నిర్వహించాలని ఎస్పీ తెలిపారు. భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి పౌరుడు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించు కునేందుకు, పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని, సమస్యాత్మక, అతి సమస్యాత్మక గ్రామాల్లో మరింత అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు.

# జాతీయ జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు యానాం నుంచి ప్రాతినిధ్యం




**యానాం విశ్వం వాయిస్ న్యూస్** ఈ నెల 10-03-2024 తారీకు నుండి 14-3-2024 వరకు బీహార్ రాష్ట్రరాజధాని పాట్నాలో నిర్వహించబోయే 68వ జాతీయ స్థాయి జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ పోటీలకు యానాం బాల్ బ్యాడ్మింటన్ క్లబ్ క్రీడాకారులు పుదుచ్చేరి రాష్ట్ర తరుపున పాల్గొంటారు. వారిలో బాలుర జట్టుకు ఐదు మంది బాలురు మరియు బాలికల జట్టుకు ఒక బాలిక ఎంపిక కావడం జరిగింది.చోడే గుణ శ్యామ్ ప్రతాప్,మహమ్మద్ జాఫర్ అలీ,రేవు భార్గవ సాయి ప్రశాంత్,ఎడ్ల రవికుమార్, రుద్రరాజు షణ్ముఖ వెంకట వర్మ రాజు బాలికలు కాపు అనూష వీరు ఫిబ్రవరి 20వ తారీఖు నుండి మార్చి 5వ తారీఖు వరకు యానాం జి.యం.సి బాలయోగి స్పోర్ట్స్ కాంప్లెక్స్ లోని బాల్ బ్యాడ్మింటన్ ప్రాంగణం నందు పి.ఇ.టి బొట్టా శ్రీనివాస్ ఆధ్వర్యంలో శిక్షణను పొందారని యానాం బాల్ బాడ్మింటన్ క్లబ్ సెక్రటరీ కాపగంటి అనురాగ ఆదర్శ శేష సుమన్ ఒక ప్రకటనలో తెలిపారు.క్రీడాకారులకు సీనియర్ క్రీడాకారులు రాయపురెడ్డి విజయ్,యడ్ల శాంతి,కర్రీ సుకేష్ వర్మ మరియు క్లబ్ సభ్యులు,తదితరులు అభినందనలు తెలిపారు.

# వాకర్స్ యోగా లాఫింగ్ క్లబ్ వారి మహిళా దినోత్సవం

## - వృద్ధాప్య పింఛన్లు పంపిణీ కార్యక్రమం



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:**

వాకర్స్ యోగా లాఫింగ్ క్లబ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ఎస్.కె.వి.టి.డిగ్రీ కళాశాల ప్రాంగణం ఆనందా గార్డెన్స్ లో క్లబ్ అధ్యక్షుడు శనపతి సత్తిబాబు అధ్యక్షతన వృద్ధులకు పింఛన్లు, చీరలు పంపిణీ చేశారు.మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా ముఖ్య అతిథులను క్లబ్ కార్యదర్శి గుబ్బల గంగా భవాని వేదిక మీదకు ఆహ్వానించారు.ముఖ్య అతిథులుగా యోగా గురువు ఆశపు బాబాజీ దంపతులు,మాజీ మేయర్ ఆదిరెడ్డి వీర రాఘవమ్మ,ఇన్నర్ వీల్ అధ్యక్షురాలు పి.లక్ష్మీ శ్రీనివాస్,ఇన్నర్ వీల్ పూర్వ అధ్యక్షురాలుకె.రుక్మిణి,ఉపాధ్యాయిని డి.ఎన్.కళావతి,సమాజ సేవకురాలు మేడపాటి సాయి,ధరణికోట దుర్గా వేంకట హేమావతి(మాత )హాజరయ్యారు.ముఖ్య అతిథులు మాట్లాడుతూ క్లబ్ సేవలను కొనియాడి క్లబ్ ఎదుగుదలకు తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు.ఆశపు బాబాజీ 60 వ పెళ్లిరోజు సందర్భంగా వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు.ముఖ్య అతిథుల చేతులమీదుగా ఒక్కొక్కరికి రూ.500 చొప్పున 80 మంది వృద్ధులకు రూ.40 వేలు పింఛన్లు గా అందచేశారు.మహిళా దినోత్సవం సందర్భంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన మహిళలకు చిరు సన్మానం చేసి 'ఆదర్శ మహిళామణి' జ్ఞాపికలు అందచేశారు.ఈ కార్యక్రమం అంతా ఫౌండర్ పామర్తి గోపాలరావు, కార్యదర్శి గుబ్బల గంగా భవాని ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమంలో రాళ్ళబండి సత్యవాణి,కె.ధనలక్ష్మి,భేరి రత్నాంబ,కొత్తపల్లి గీత,లంకే శ్రీదేవి, సూరపురెడ్డి తాతారావు,విశ్వనాధం, పొట్లూరి రామబ్రహ్మం, రాజారత్నం, అనుసూరి శ్రీనివాస్,పలువురు ప్రముఖులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఈనెల 10న టిడిపి, జనసేన పార్టీల ఆత్మీయ కలయిక

**ఈనెల 9వ తేదీన ప్రత్తిపాడు లో జరిగే చంద్రబాబు బహిరంగ సభ వాయిదా**



**కాకినాడ జిల్లా జగ్గంపేట విశ్వం వాయిస్ న్యూస్** జగ్గంపేట మండలం ఇర్రిపాక శివాలయం వద్ద మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడిన రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ మార్చి 9వ తేదీన ప్రత్తిపాడులో ఏర్పాటుచేసిన టిడిపి అధినేత చంద్రబాబు బహిరంగ సభ వాయిదా వేయడం జరిగిందని మళ్లీ ఎప్పుడు ఎక్కడ జరిగేది తెలియజేస్తామని అన్నారు.ఈనెల 10వ తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు జగ్గంపేట పరిణయ ఫంక్షన్ హాల్ లో తెలుగుదేశం జనసేన నాయకులు,కార్యకర్తలు ఆత్మీయ కలయిక సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఆరోజు టిడిపి జనసేన ఉమ్మడి కార్యాచరణతో జరగబోయే ఎన్నికలకు సంసిద్ధం అవుతామని జ్యోతుల నెహ్రూ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గండేపల్లి మండల తెలుగు రైతు అధ్యక్షులు క్లస్టర్ ఇంచార్జ్ అడబాల భాస్కర్ రావు, గోకవరం మాజీ ఎంపీపీ డివి సూర్యనారాయణ, నియోజవర్గ టిడిపి సమన్వయ కమిటీ సభ్యులు బదిరెడ్డి అచ్చన్న దొర,మలిరెడ్డి సిరి,దాసరి సీతారామకృష్ణ,మండపాక అప్పన్న దొర,యల్లమిల్లి సీఎం,బదిరెడ్డి నాగ సూర్య సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పి.గన్నవరంలో బలం పెంచుకున్న వైస్సార్ కాంగ్రెస్ పార్టీ

**పి గన్నవరం నియోజవర్గ వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ విపత్తి వేణుగోపాలరావు ఆధ్వర్యంలో మిథున్ రెడ్డికి ఘన స్వాగతం**




**పి.గన్నవరం విశ్వ వాయిస్ న్యూస్** : పి గన్నవరం మండలంలోని చాకలిపాలెం బాలాజీ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన నియోజకవర్గ సమీక్షా సమావేశానికి ముఖ్య అతిథిగా వచ్చిన ఉభయగోదావరి జిల్లాల రీజినల్ కో ఆర్డినేటర్,ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే 2024 ఎలక్షన్లో వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు శక్తివంతం లేకుండా కృషి చేసి మరొకసారి వైఎస్ఆర్ పార్టీని గెలిపించాలని అలాగే సీఎం జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి చేసే విధంగా అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమానికి జిల్లా పార్టీ అధ్యక్షులు పొన్నాడ సతీష్, అధ్యక్షతన వహించారు విశిష్ట అతిథిలు రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్, ఎంపీలు సుభాష్ చంద్రబోస్,చింతా అనురాధ, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జడ్పీచైర్మన్, పి గన్నవరం నియోజవర్గ ఇంచార్జి విప్పర్తి వేణుగోపాల్, ఎమ్మెల్సీలు కుడుపూడి సూర్యనారాయణ,బొమ్మి ఇజ్రాయెల్,రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాద్ లు పాల్గొన్నారు.గంటి పెదపూడి నుండిర్యాలీగా గన్నవరం చేరుకొని పి గన్నవరం మూడురోడ్ల కూడలిలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు అలంకరణ చేసి తిరిగి ర్యాలీగా సభా వేదికకు చేరుకున్నారు. ఈ సందర్భంగా నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ అందరూ కలసికట్టుగా పార్టీని బలోపేతం చేసి తిరిగి జగన్ మోహన్ రెడ్డిని మరోమారు సీఎం గా చేయాలన్నారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నక్క వెంకటేశ్వరావు మంతెన రవిరాజు తదితరులు పాల్గొన్నారు ఈ సమావేశానికి స్థానిక శాసనసభ్యులు కొండేటి చిట్టిబాబు గైర్హాజరయ్యారు.

# క్రమబద్ధమైన ఓటర్ల విద్యతో ఎన్నికల భాగస్వామ్యం

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్**

భారత దేశంలో ఓటరు అక్షరాస్యతను ప్రోత్సహించడం, ఓటరు విద్య, అవగాహనను వ్యాప్తి చేయడం భారత ఎన్నికల సంఘం ప్రధాన విధి అని అందులో భాగంగానే ఓటర్ల అవగాహన కల్పిస్తున్నామని కత్తిపూడి సచివాలయాల కార్యదర్శులు వాడ్రేవు చక్రవర్తి, మేడిబోయిన వీరబాబు, వీఆర్వో ఉంద్రాసపు శ్రీనివాస్ పేర్కొన్నారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం కత్తిపూడి సచివాలయం 1, జిల్లా ప్రజా పరిషత్తు ఉన్నత పాఠశాలలో విద్యార్థులు, గ్రామస్తులకు అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ ముగ్గురు అధికారులూ పలు విషయాలను వెల్లడించారు. ఇది పౌరులు, ఓటర్లకు ఎన్నికల ప్రక్రియ గురించి అవగాహన కల్పించడానికి వారి సమాచార భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికి ఈ కార్యక్రమాన్ని చేపట్టా మన్నారు. 18 సంవత్సరాలు నిండిన వారు, జనవరి 1, ఏప్రిల్ 1, జూలై 1, ఓటర్ల జాబితా సవరణ సంవత్సరంలో అక్టోబర్ 1వ తేదీలోపు ఓటరుగా నమోదు చేసుకోవాలనుకునే నియోజకవర్గంలోని భాగం, పోలింగ్ ప్రాంతంలో సాధారణంగా నివాసితులు. ఓటర్లుగా నమోదు చేసుకోవడానికి అనర్హులు కాదన్నారు.



నేషనల్ ఓటర్స్ సర్వీస్ ఆన్‌లైన్ పోర్టల్‌లో ఫారం 6 నింపి ఓటరుగా నమోదు చేసుకోవచ్చు. అలాగే ఆఫ్‌లైన్‌లో కూడా ఫారం 6 రెండు కాపీలను పూరించి నమోదు చేసుకోవచ్చు. ఫారం 6,7,8 లపై అవగాహన కల్పించారు. ఈ ఫారమ్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్లు, అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్లు, బూత్ లెవల్ ఆఫీసర్ల వద్ద ఉచితంగా లభిస్తుంది. సంబంధిత పత్రాల నకళ్లతో కూడిన దరఖాస్తును సంబంధిత ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్, అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్, పోలింగ్ ప్రాంత బూత్ స్థాయి అధికారి ముందు వ్యక్తిగతంగా దాఖలు చేయవచ్చని, అధికారి చిరునామాకు పోస్ట్ ద్వారా పంపవచ్చని వివరించారు నమోదైన ఓటర్లు తమ నమోదు స్థితిని కూడా స్వీయ తనిఖీ చేసుకుని ఓటు నమోదైనట్టు నిర్ధారించు కోవాలి అన్నారు. గడువు తేదీలు, ముఖ్య తేదీలు, అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసే చివరి తేదీ వరకు ఓటరు జాబితా నిరంతరం నవీకరణ జరుగుతూ ఉంటుంది గనుక ఓటు నమోదు, వివరాల నవీకరణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనీ చెప్పారు.




ప్రజాస్వామ్య వ్యవస్థలో బలమైన ప్రజాస్వామ్యం ద్వారా అభివృద్ధి సాధించవచ్చని, ప్రజాస్వామ్యం కోసం యువత, విద్యార్థులు భాగస్వాములు కావాలని వారు పిలుపును ఇచ్చారు. నిజమైన భాగస్వామ్యంతో ప్రజాస్వామ్యాన్ని నిర్మించడం, అర్హులైన పౌరులందరినీ ఓటు వేయమని ప్రోత్సహించడం, ఎన్నికల సమయంలో ఎటువంటి ప్రలోభాలకు గురి కాకుండా ఓటు హక్కును బాధ్యతగా వినియోగించు కోవాలన్నారు. విద్యార్థులు తమ కుటుంబ సభ్యులకు ఓటు హక్కు గల ప్రతి ఒక్కరికి ఓటు విలువ తెలియజేసి, ఓటు హక్కు వినియోగించు కునేలా కృషి చేయాలని అధికారులు కత్తిపూడి సచివాలయాల కార్యదర్శులు వాడ్రేవు చక్రవర్తి, మేడిబోయిన వీరబాబు, వీఆర్వో ఉంద్రాసపు శ్రీనివాస్ కోరారు.

# డాక్టర్లంతా జగన్ అనే వైరస్ నుండి రాష్ట్రాన్ని కాపాడాలి

**- ఆర్.ఎమ్.పి డాక్టర్ల సమావేశంలో అనుశ్రీ సత్యనారాయణ**




**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:**

డాక్టర్ల త్యాగాలతో ప్రపంచమంతా కరోనా వైరస్ ను జయించి అభివృద్ధి పథంలో దూసుకుపోతుంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మాత్రం జగన్ అనే వైరస్ ప్రభావంతో నానాటికి క్షీణించిపోతుందని జనసేన పార్టీ రాజమండ్రి నగర ఇంచార్జ్ అత్తి (అనుశ్రీ) సత్యనారాయణ అన్నారు. మంగళవారం స్థానిక జగదీశ్వరి హోటల్ నందు ఆర్.ఎం.పి డాక్టర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్ అనే వైరస్ నుంచి రాష్ట్రాన్ని కాపాడవలసిన బాధ్యత డాక్టర్లు అందరూ తీసుకోవాలని కోరారు. అబద్ధపు హామీలతో ముఖ్యమంత్రి పీఠాన్ని అదీష్టించిన జగన్మోహన్ రెడ్డి నాటినుండి రాష్ట్రాన్ని అన్ని విధాలుగా సర్వనాశనం చేశాడని మండిపడ్డారు. సంపద సృష్టించాల్సింది పోయి రాష్ట్రాన్ని అప్పుల కోసం తాకట్టులు పెడుతూ భావితరాల నెత్తిపై అప్పుల కుంపటి పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. పెరిగిన ధరలు ఆకాశాన్ని అంటుతుంటే అభివృద్ధిలో మాత్రం రాష్ట్రం పాతాళం వైపు పయనిస్తుందని తెలిపారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడాలని జనసేన టిడిపి పార్టీలు ఎన్నికల్లో ఉమ్మడిగా పోటీ చేస్తున్నాయన్నారు. డాక్టర్లంతా చదువుకున్న వారే కాబట్టి విజ్ఞతతో ఆలోచించి రాష్ట్ర భవిష్యత్తును పునర్నించుకునేందుకు జనసేన టిడిపి కూటమిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ సెక్రెటరీ వైవిడి ప్రసాద్ ఉపాధ్యక్షులు గుత్తుల సత్యనారాయణ ప్రధాన కార్యదర్శి పైడ్రాజు సిటీ కార్యదర్శి విన్నావాసు పాల్గొన్నారు.

# "నిక్షయమిత్ర" పవర్ గ్రిడ్ సంస్థ వారి సహకారంతో పోషక ఆహార పంపిణీ



**బిక్కవోలు విశ్వం వాయిస్ న్యూస్**

తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం బిక్కవోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు వైద్య అధికారిణి ఎమ్. దుర్గాదేవి చేతుల మీదుగా 'నిక్షయమిత్ర'పవర్ గ్రేడ్ సంస్థ వారి సహకారంతో పోషక ఆహార పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పవర్ గ్రేడ్ సంస్థ వారు ప్రధానమంత్రి ముక్తి భారత్ అభియాన్ పేరిట ప్రతి నెల 10 మంది క్షయ రోగులకు సుమారు 700 రూపాయలు విలువ చేసే పోషకాహార కీట్స్ అందజేసి (ఎన్ టి ఈ పి) నేషనల్ క్షయ నివారణ కార్యక్రమానికి కృషి చేస్తున్నారని దానిలో భాగంగానే ఈరోజు బిక్కవోలు పీ హెచ్ నందు పదిమంది క్షయ రోగులకు కిట్స్ ఇవ్వడం జరిగిందని దాతలు ఎవరైనా ముందుకొచ్చి ఒక క్షయరోగిని దత్తత తీసుకుని వారికి ఆరు నెలల పాటు పోషకాహారం అందించి నేషనల్ క్షయ నివారణ కార్యక్రమంలో భాగమవ్వచ్చని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎస్ టి ఎస్ , బి మహేష్ బాబు, పీహెచ్ మాన్ యం ప్రభావతి, హెల్త్ సూపర్వైజర్ ఎం సోమరాజు, స్టాఫ్ నర్స్ ఆర్ మేరీ సుజాత, పాస్మ స్టాప్ ఎస్.కె ప్రభావతి, డి సత్యవతి, ఎం.పి.హెచ్. ఎస్ (ఎఫ్) పి కృష్ణంరాజు, పి హెచ్ సి వైద్య సిబ్బంది, మరియు ఆరోగ్యకర్త పాల్గొన్నారు

# బీజేపీ కొవ్వూరు అభ్యర్థిత్వానికి దరఖాస్తు అందజేస్తున్న గెల్లా కేశవ



**కొవ్వూరు,విశ్వం వాయిస్ న్యూస్:**

కొవ్వూరు నియోజకవర్గ బిజెపి శాసన సభ అభ్యర్థత్వానికి కేటాయించాలని స్థానిక అభ్యర్థిగా గత ఏడేళ్లగా కొవ్వూరు నియోజవర్గ ప్రజలకు పలు సేవలు అందిస్తూ స్థానికంగా కొవ్వూరు నియోజకవర్గం నమ్ముకుని ప్రజలకు సేవ చేయాలని ఉంది అని ఆపార్టీ రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యులు గెల్లాకేశవ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యాలయం విజయవాడలో కొవ్వూరు నియోజకవర్గం ఎస్సీ రిజర్వ్ అవడంతో రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు గుడిసె దేవానందానికి దరఖాస్తు అందజేశారు.కొవ్వూరు నియోజకవర్గ పార్టీ పెద్దలను కలిశానని బిజెపి అభ్యర్థిగా తనకు శాసనసభ్యునిగా సీటు కేటాయించాలని లేదంటే అధిష్టానం ఎవరికీ టిక్కెట్ కేటాయించిన పూర్తిస్థాయిలో కష్టపడి విజయానికి కృషి చేస్తానని గెల్లా అన్నారు.

# కుడిపూడి చిట్టబ్బాయి కాంస్య విగ్రహ ఆవిష్కరణ

**విశ్వం వాయిస్ న్యూస్ అమలాపురం టౌన్**

డాక్టర్ బి ఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురం గడియారస్తంభం సెంటర్ లో స్వర్గీయ మాజీ శాసనసభ్యులు కుడుపూడి చిట్టిబ్బాయి కాంస్య విగ్రహాన్ని ఉభయగోదావరి జిల్లాల రీజనల్ కో ఆర్డినేటర్ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డితో కలిసి ఆవిష్కరించిన రాష్ట్ర మంత్రి పినిపే విశ్వరూప్ వై. సి.పి. అబిమానులు తదితరులు పాల్గొన్నారు.



# డాక్టరేట్ అవార్డు గ్రహీత డా.ద్వారపూడి శ్రీనుకు ఘనసత్కారం

**- ఆటోనగర్ సభ్యుడు శ్రీనును సన్మానించిన ఆటోనగర్ నాయకులు**

**- ఆటోనగర్ గ్యాస్ వెల్డర్‌గా పని చేసుకునే సాధారణ వ్యక్తిని వరించిన డాక్టరేట్**

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**

రాజమండ్రి ఆటోనగర్లో గల ది.రాజమండ్రి గ్యాస్ వెల్డర్స్ మరియు బ్లాక్ స్మిత్ వర్కర్స్ యూనియన్ ఆఫీసులో జరిగిన జనరల్ బాడీ సమావేశములో అధ్యక్షుడు తాడి వీర అప్పారావు అధ్యక్షతలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తాడి వీర అప్పారావు మాట్లాడుతూ సి.సి.యమ్.చారిటబుల్ ట్రస్టు చైర్మన్ డా.ద్వారపూడి శ్రీను మన యూనియన్ సభ్యుడుగా ఉంటు సమాజంలో సామాజిక సేవ చేయడం ఎంతో హర్షనీయమని అన్నారు. ట్రస్టు ద్వారా ద్వారపూడి శ్రీను చేస్తున్న సేవాకార్యక్రమాలను హెూఫ్ తియాలజీకల్ యూనివర్సిటీ వారు గుర్తించి డాక్టరేట్ అవార్డు ఇవ్వడమనేది ఆనందంగా ఉందని అన్నారు.మన రాష్ట్రంలోనే కాకుండా తెలంగాణ,ఒడిశా, ఛత్తీస్ గడ్,మణిపూర్ రాష్ట్రాలలో ట్రస్టు ద్వారా చేసిన సేవాకార్యక్రమాలు అందరికి ఎంతో ఉపయోగకరమైవి అని అన్నారు. ఈ సందర్భంగా డా.ద్వారపూడి శ్రీనుని యూనియన్ నాయకులు అందరూ సభ్యులు సమక్షంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీను మాట్లాడుతూ పొరుగు వారిని ప్రేమించడంలో నిజమైన ఆనందముందని, ప్రేమ తత్వం కలిగి ఉండాలని, యేసుక్రీస్తు బోధలు నన్ను ప్రభావితం చేశాయని, ఇంత వరకు కులమతాలకు అతీతంగా ట్రస్టు ద్వారా సేవాకార్యక్రమాలు చేశామని, డాక్టరేట్ రావడం ఆనందంగా ఉందని,మరింత బాధ్యత పెరిగిందని అన్నారు. యూనియన్ పెద్దలకు, నాయకులకు, సభ్యులకు, కమిటి వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. సెక్రటరీ సత్యనారాయణ మాట్లాడుతూ



యూనియన్ సభ్యుడైన ద్వారపూడి శ్రీనుకు డాక్టరేట్ అవార్డు రావాడం మన ఆటోనగర్ కే గర్వకారణమని కొనియాడారు. శ్రీను ఇంకా మరెన్నో సేవాకార్యక్రమాలు చేసి జాతీయ స్థాయిలో అవార్డులను పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ తాడి వీర అప్పారావు,సెక్రటరీ కిలాడి సత్యనారాయణ,వైస్ ప్రెసిడెంట్ చలపరెడ్డి రాజు, కోశాధికారి దీపాల వెంకటేశ్వరరావు, గౌరవ అధ్యక్షులు దుబ్బిరెడ్డి వెంకట్రావు,గెద్దాడి ఆదినారాయణ,బత్తిన రామ్మోహనరావు ఆర్గనైజర్స్ దాసరి రాంబాబు, నాయిని రమేష్ మరియు కమిటి మెంబర్స్, సభ్యులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ లో ఎస్సీ. బి సి, నాయుకులు భారీ చేరికలు

**విశ్వం వాయిస్ న్యూస్ అమలాపురం టౌన్**

అమలాపురం రూరల్ మండలం వన్నె చింతలపూడి గ్రామంలో ఈరోజు జనసేనపార్టీ అదినేత పవన్ కళ్యాణ్ ఆశయాలు, ఆలోచనలకు ఆకర్షితులై భారీగా బీసీ,ఎస్సి నాయకులు ఇంచార్జ్ శెట్టిబత్తుల రాజబాబు సమక్షంలో జనసేనపార్టీలో చేరారు. ఈ సందర్బంగా ఇంచార్జ్ రాజబాబు మాట్లాడుతూ అధికార పార్టీ విధానాలతో విసుగుచెంది ఈరోజు జనసేనపార్టీలో చేరారాని వారిని తాను అభినందిస్తున్నరన్నారు..రానున్న ఎన్నికల్లో జనసేన-తెలుగుదేశం ఉమ్మడి అభ్యర్థిని అమలాపురం నియోజకవర్గంలో అఖండ మెజారిటీతో గెలిపించే దిశగా ప్రతీ ఒక్క జనసైనికుడు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ రాష్ట్ర,జిల్లా నాయకులు,పార్టీ



నాయకులు,కార్యకర్తలు,జనసైనికులు,వీర మహిళలు పాల్గొన్నారు.

# జడ్డంగిలో మహాశివరాత్రి సంబరాలు ప్రారంభం

**జడ్డంగిలోని మహాశివరాత్రి కోరిన కోర్కెలు తీర్చే బ్రమరాంబిక మల్లికార్జున స్వామి మహెూత్సవాలు**

**అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం రాజీవమ్మంగి విశ్వం వాయిస్ న్యూస్**

రాజవొమ్మంగి మండలం జడ్డింగి గ్రామం భ్రమరాంబిక మల్లికార్జునస్వామి ఆలయ కమిటీ వారితో మాట్లాడుతున్న సీఐ సన్యాసినాయుడు రాజవొమ్మంగి మండలం జడ్డంగిలోని కొలువుదీరిన భ్రమరాంబిక మల్లికార్జున స్వామి భక్తుల కోరిన కోరికలు తీర్చే దేవుడిగా అందరూ ఆరాధిస్తారు మండలంలోని చుట్టుపక్కల గ్రామాల నుంచి మహాశివరాత్రి సందర్భంగా శివుడిని కొలవడానికి శివరాత్రి స్థానాలు చేయడానికి భారీగా భక్తులు తండోపదండాలుగా వస్తారు అందుకని జడ్డంగి ఆలయ కమిటీ వారు భక్తులకు అన్ని విధాల మౌలిక సదుపాయాలతో పాటు వైద్య సదుపాయాలు కూడా కల్పించారని భారీ పోలీసు బందోబస్తు కూడా ఏర్పాటు చేయడం జరిగిందని అలాగే గతంలో భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయానికి చేరుకోవాలంటే రహదారి గుంతల మయం గా ఉండేది ఇప్పుడు తారు రోడ్డు వేయడం జరిగిందని ప్రతి సంవత్సరం ఆలయానికి కొత్త రూపులు తీసుకొస్తున్నామని కమిటీ వారు పేర్కొన్నారు చక్కటి కొండల మధ్య వారు జారే జలపాతాలు ఎత్తైన రాళ్లు వాటి మధ్య రోగ్ బ్రిడ్జి కూడా నిర్మించామని కమిటి వారి పేర్కొన్నారు ఇక్కడ కోరిన కోరికలు తప్పకుండా నెరవేరుతాయి అని భక్తులకు గట్టి నమ్మకం అలాగే ఇక్కడికి



వచ్చినవారు భక్తితో పాటు మనసు కూడా ఎంతో ప్రశాంతంగా ఉంటుందని ఇక్కడికి రావడం వల్ల మనసు ఉల్లాసవంతంగా ఉంటుందని కొందరు భక్తులు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో సింగిరెడ్డి రామకృష్ణ, జడ్డంగి, కొంగరి మురళీకృష్ణ, రాజవొమ్మంగి సీఐ, సన్యాసినాయుడు చెడ్డంగి ఎస్సై, రఘునాథన్ రావు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఎన్నికల సమయంలోనే వాలంటీర్లు ఎందుకు గుర్తొచ్చారు

- దోచుకోవడానికే భరత్ రామ్ రాజకీయాల్లోకి వచ్చాడు
- మాజీ ఎమ్మెల్సీగా తప్పులను ప్రశ్నించే హక్కు మాకుంది
- ఆదిరెడ్డిఅప్పారావు
- భరత్ నీ తండ్రి నిన్ను సరిగ్గా దండించలేదనుకుంటా..?
- నోరు అదుపులో పెట్టుకోకపోతే ఇకపై నీకు బెల్టు దెబ్బల తప్పవు
- అనుశ్రీ సత్యనారాయణ



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:**

నీతి మాలిన రాజకీయాలు చేస్తున్న రాజమండ్రి ఎంపీ భరత్ రామ్ కేవలం రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గానికి మాత్రమే పరిమితమవ్వగా తమ సమస్యలను గాలికి వదిలేశారని, తమ నియోజకవర్గానికి వస్తే చెప్పులతో సమాధానం చెప్పేందుకు రాజమండ్రి పార్లమెంట్ పరిధిలోని మిగిలిన నియోజకవర్గాల ప్రజలు ఎదురు చూస్తున్నారని మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, జనసేన పార్టీ రాజమండ్రి ఇన్‌ఛార్జ్ అత్తి సత్యనారాయణ (అనుశ్రీ) అన్నారు. సుబ్రహ్మణ్య మైదానంలో సోమవారం రాత్రి ఎంపీ భరత్ రామ్ నిర్వహించిన సభలో ఆదిరెడ్డిపై చేసిన అనుచిత వ్యాఖ్యలను వారు ఖండిరచారు. తన తండ్రి వయస్సు ఉన్న ఆదిరెడ్డి అప్పారావును అవమానించే విధంగా చేసిన చేష్టలు సభ్య సమాజం తలదించుకునే విధంగా ఉందని ది. రాజమండ్రి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అన్నారు. ప్రతి ఒక్కరూ ఎంపీ భరత్ రామ్ విధానాన్ని తప్పుబట్టారన్నారు. బహిరంగ సభలో చెప్పు చూపిస్తావా, నువ్వెంత ? నీ స్థాయి ఏమిటి? అని రాజమండ్రి మార్గాని భరత్ పై విరుసుకు పడ్డారు.ఎంపీ భరత్ రామ్ ఆవ భూములు కొనుగోలు విషయంలో అవినీతికి పాల్పడ్డాడని వారి పార్టీ ఎమ్మెల్యేనే బహిరంగంగా చెప్పాడన్నారు. వాలంటీర్ ను ప్రశ్నించడానికి తనకు అర్హత ఉందని అప్పారావు అన్నారు. వైసీపీ ప్రభుత్వానికి అనుకూలంగా లేకపోతే సంక్షేమ పథకాలు రద్దు చేస్తామని చెపుతున్న ప్రచారంపై ఆ వాలంటీర్ ను వివరణ అడిగాననీ అప్పారావు చెప్పుకొచ్చారు. ఆ అమ్మాయి తాను అలా చెప్పడం లేదని ఫోన్ లో చెప్పుకొచ్చిందనీ అప్పారావు అన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో టెన్షన్ లో పడి ఎంపీ భరత్ ఏమీ మాట్లాడుతున్నావో తెలుసుకుంటున్నారా అని అదిరెడ్డి అన్నారు. నీకు సంస్కారం వుందా అని భరత్ ను ప్రశ్నించారు. తన కుమారుడు ఆదిరెడ్డి శ్రీనివాస్‌కు సీటు రాదని ప్రచారం చేయించారని, అయితే అనూహ్యంగా చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్ రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గ సీటును ఆదిరెడ్డి శ్రీనివాస్‌కు ప్రకటించంతో ఎంపీ భరత్ రామ్ గొంతులో పచ్చి వెలక్కాయ పడినట్టు ఉందన్నారు. ఎంపీగా గెలిసిన తర్వాత ఎప్పుడైనా మిగిలిన నియోజకవర్గాలకు వెళ్ళావా, ఎందుకు వెళ్ళలేకపోయావు అంటూ ధ్వజమెత్తారు.రాజమండ్రి సిటీలో ఎంపీ గా గత ఎన్నికలలో నీకు 28వేలు టీడీపి అభ్యర్థి కంటే తక్కువ ఓట్లు వచ్చాయి అనేది నీకు గుర్తుందా.. అని ఆదిరెడ్డి అప్పారావు ప్రశ్నించారు. అభివృద్ధికి పార్లమెటు నిధులేమైనా ఖర్చు చేసావా అన్నారు. నీ అభివృద్ధి ఏమిటో మెయిన్ రోడ్ చూస్తూనే తెలుస్తుందని, వ్యాపారులు అంతా వద్దంటే వేసిన సెంట్రల్ ల్కెటింగ్ ను ఇప్పుడు తీసేస్తాను అంటున్నావు.. మరి ఆ ఖర్చు దుర్వినియోగం కాదా అని ఆదిరెడ్డి అన్నారు. నీది ఫెయిల్యూర్ సినిమా అని, నువ్వు ఒక సినిమాలో నటిస్తే రెండో రోజే ఆగిపోయిందని అన్నారు. అలాగే సినిమా సెట్టింగులు లా రాజమండ్రిని మారుస్తున్నావు.. అంటూ విమర్శించారు. జనసేన రాజమండ్రి సిటీ ఇంచార్జ్ అత్తి సత్యనాయణ మాట్లాడుతూ, వాలంటీర్స్ కు మేము వ్యతిరేకం కాదన్నారు. వాలంటీర్ తో మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు మాట్లాడిన దానిలో తప్పేముందనీ అన్నారు. ఏడు నియోజక వర్గాలకు ఎంపీ వా, రాజమండ్రి సిటీ కా అని ప్రశ్నించారు.. బలుపుతో నీ తండ్రి వయస్సున్న ఆదిరెడ్డి అప్పారావు ను సభలో చెప్పు చూపించి కొడతానని బెదిరిస్తావా.. రౌడీయిజం చేస్తున్నావా అంటూ అత్తి ధ్వజమెత్తారు. ఇలాగే రౌడీ గా వ్యవహరిస్తే బెల్ట్ దెబ్బలు పడతాయంటూ తన బెల్టు చూపించారు. ఎంపీ తన స్థాయిని మరిచి మాట్లాడుతున్నారని, ఎంపీ భరత్ కార్పొరేటరా ఎంపీయో ప్రజలకు తెలియడం లేదన్నారు. ఎంపీ వాలంటీర్లను సొంత చెల్లెలు గా చుసుకుంటారట, మరి మీ సీఎం గారే సొంత చెల్లులను తరిమేస్తే ఎందుకు మాట్లాడవు అంటూ విమర్శించారు. నువ్వు చెల్లులుగా వాలాంటీలను చూసుకుంటానంటే సంతోషమే కానీ, మీకు వచ్చిన ఆదాయం కూడా వారికి పంచండి అంటూ సవాల్ విసిరారు. ప్రజల సొమ్మును దుర్వినియోగం చేస్తున్నారని, చేసిన అభివృద్ధి పై శ్వేతపత్రం ప్రకటించాలని ఎంపీ భరత్ ను అత్తి డిమాండ్ చేశారు. మీడియా టీడీపీ నగర కమిటీ ప్రధాన కార్యదర్శి బుడ్డిగ రాధా, రాజమండ్రి పార్లమెంట్ కమిటీ ఉపాధ్యక్షులు మజ్జి రాంబాబు, అధికార ప్రతినిధి దాస్యం ప్రసాద్, నగర కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి ద్వారా పార్వతి సుందరి, రాజమండ్రి పార్లమెంట్ మహిళ కమిటీ అధ్యక్షురాలు మాలే విజయలక్ష్మి, కార్యనిర్వాహక కార్యదర్శి మీసాల నాగమణి, నగర మహిళ కమిటీ అధ్యక్షురాలు కోసూరి చండీప్రియ, మాజీ కార్పొరేటర్లు కదలి రామకృష్ణ, తంగెళ్ళ బాబి, నగర ఎస్సీ సెల్ అధ్యక్షులు చాపల చిన్నరాజు, టీడీపీ నాయకులు సలాది ఆనంద్, జనసేన పార్టీ జిల్లా జాయింట్ సెక్రెటరీ వైవిడి ప్రసాద్, ఉపాధ్యక్షులు గుత్తులు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి పైడ్రాజు, సిటీ కార్యదర్శి విన్నా వాసు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటికీ



**విశ్వం వాయిస్ న్యూస్ అమలాపురం టౌన్**

డాక్టర్ బి.ఆర్ ఆంబెద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం రూరల్ మండలం ఏ. వేమవరంప్పాడు లో కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో ఇంటింటికి కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. రూరలమండలం పార్టీ అధ్యక్షులు రాయుడు వెంకట రమణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డి సి సి అధ్యక్షులు కామన ప్రభాకర రావు పాల్గొన్నారు. రాబోవు ఎన్నికలలో పార్టీ టిక్కెట్ ఎవరికిచ్చినా వారి విజయానికి కృషి చేసి పార్టీ ని గెలిపించు కునేందుకు కార్యకర్తలు అందరు కలసి కష్టపడాలని ఆయన పిలుపు నిచ్చారు. సమావేశం అనంతరం గ్రామంలో ప్రచారం ఇంటింటికి చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ మెంబర్ చీకట్ల అబ్బాయి, పీసీసీ ఉపాధ్యక్షులు కొత్తూరు శ్రీనివాస్, పిసిసి అధికార ప్రతినిధి గెడ్డం సురేష్ బాబు, పిసిసి జనరల్ సెక్రటరీలు మాచవరపు శివన్నారాయణ, అయితాబత్తుల సుభాషిని, అమలాపురం పట్టణ అధ్యక్షులు వంటెద్దు బాబి, స్టేట్ ఎస్సీ సెల్ సెక్రెటరీ రాయుడు గంగాభవాని, జిల్లా బిసి సెల్ అధ్యక్షులు కుడుపూడి శ్రీను, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు వడ్డి నాగేశ్వరరావు, జిల్లా మహిళా అధ్యక్షురాలు మహబూబ్ షకీల, మండల అధ్యక్షులు పోలిశెట్టి హరిబాబు, సాధనల చిన్న సత్యనారాయణ, సమన్వయ కమిటీ మెంబర్ ధోనిపాటి విజయలక్ష్మి, ఓ బి సి స్టేట్ కోఆర్డినేటర్ బిఏజే డబ్ల్యు రెడ్డి బాబు, ఎస్సీ డిపార్ట్మెంట్ స్టేట్ కన్వీనర్ దేవరపల్లి రాజేంద్ర బాబు, పట్టణ ఉపాధ్యక్షులు పేరి శర్మ, జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రటరీ నిమ్మకాయల ప్రసాద్ ,చాగంటి రవి ,రాతప్ ఖాన్, ఏలేశ్వరం రాధాకృష్ణ ,పులుసుగంటి ప్రకాష్, రొక్కాల సత్యనారాయణ, అరిగెల రాంబాబు తదితరులు పాల్గొన్నారు. ఇట్లు.రాయుడు వెంకటరమణ.రూరల్ మండల అధ్యక్షులు.

# జగనన్న పాల వెల్లువ కార్యక్రమం దరఖాస్తులు కోరబడుతున్నాయి

**జిల్లా కలెక్టర్ హిమాన్సు శుక్లా**

**అమలాపురం విశ్వం వాయిస్ కలెక్టరేట్ న్యూస**

ఈ యొక్క అర్హతలు కలిగిన నిరుద్యోగ యువతీ యువకులు ఈ నెల ఏడో తేదీ గురువారం ఉదయం 10 గంటలకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టరేట్ నందు గల వికాసా కార్యాలయంలో నిర్వహించే ఇంటర్వ్యూలకు సంబంధిత ధ్రువప త్రాలతో హాజరుకావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎంపికైన అభ్యర్థులు కోనసీమ జిల్లా పరిధి లోని అమూల్ సంస్థ ద్వారా నిర్వహించబడే జగనన్న పాల వెల్లువ బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్లు, ఆటోమేటిక్ మిల్క్ కలెక్షన్ యూనిట్లు నిర్వహణలో ఉద్యోగ అవకాశాలు పొందవచ్చునన్నారు ఇంటర్వ్యూలకు మీ యొక్క బయోడేటా మరియు విద్యార్హతల కు సంబంధించిన సర్టిఫికేట్, ఆధార్ జెరాక్స్ లతో హాజరు కావాలని ఆయన ప్రకటనలో విజ్ఞప్తి చేశారు



# పిడిఎఫ్ బియ్యం తరలిస్తున్న లారీ సీజ్

**మూడు జిల్లాలలో పిడిఎఫ్ అక్రమ రవాణాపై**

**నిరంతర నిఘా కొనసాగుతుంది**

**అమ్మడం కొనడం చేస్తే సదరు వ్యక్తులపై**

**చట్టపరమైన చర్యలు తీసుకుంటాం**

**రీజినల్ విజిలెన్స్ ఎస్పి కె ఎస్ ఎస్ వి సుబ్బారెడ్డి**

**అమలాపురం విశ్వం వాయిస్ కలెక్టరేట్ న్యూస్**

ఆలమూరు మండలం మరియు గ్రామములోని కళ్యాణ్ చక్రవర్తి వే బ్రిడ్జ్ సమీపములో అశోక్ లేలాండ్ లారీ వాహనం నంబర్



%ూా%16 టి వై 6542 లో పి.డి.ఎస్(రేషన్ బియ్యం)తో వెళు ృతుంది అన్న సమాచారముతో విజిలెన్స్ అధికారులు, రెవెన్యూ మరియు సివిల్ సప్లయ్స్ అధికారులతో సదరు వాహనంను అదుపులోకి తీసుకొని తనిఖీ చేయగా, సదరు వాహనం నందు గల 460 తెలుపు రంగు ప్లాస్టిక్ బస్తాలు మరియు 40 ఆంధ్రప్రదేశ్ సివిల్ సప్లయ్స్ కార్పొరేషన్ కు చెందిన గోనె సంచులు మొత్తం 500 బస్తాలలో సుమారు 25000 కేజీల పి.డి.ఎస్ బియ్యంను గుర్తించటమైనది. సదరు పి.డి.ఎస్ బియ్యంను డ్రైవరు పెద్దిరెడ్డి రాజేష్ వారు కృష్ణా జిల్లా పామర్రు గ్రామంలోని గౌతమి రైస్ అండ్ ఆక్వా ఎక్స్‌పోర్ట్స్ యజమాని అయ్యిన గొట్టేపు రమేష్ బాబు నుండి కాకినాడకు చెందిన . శ్రీనివాసరావుకు రవాణా చేయుచున్నాడు. సదరు పి.డి.ఎస్ బియ్యంను అక్రమముగా తరలించుట కారణముగా సుమారు రూ 21,37,500 /- లు విలువ గల 25000 కేజీల పి.డి.ఎస్(రేషన్ బియ్యం)ను మరియు పైన తెలిపిన వాహనంను సివిల్ సప్లయ్స్ అధికారులు, ఆలమూరు వారు సీజ్ చేసి 6-ఏ క్రింద కేసు నమోదు చేసి సదరు పి.డి.ఎస్(రేషన్ బియ్యం) ఓనర్లు, వాహనం డ్రైవర్, యజమాని మరియు సంబందిత వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు కొరకు పోలీసు స్టేషన్ కు సిఫారసు చేయటమైనది.

ఈ సందర్భముగా రీజనల్ విజిలెన్స్ ఎస్.పి. కె.ఎస్.ఎస్.వి.సుబ్బారెడ్డి, ఐ.పి.ఎస్ మాట్లాడుతూ రాజమహేంద్రవరం రీజనల్ విజిలెన్స్ %ు% ఎన్ఫోర్స్మెంట్ పరిధిలోని మూడు జిల్లాలలో పి.డి.ఎస్(చౌక బియ్యం) అక్రమ నిల్వలు, అక్రమ రవాణా పై నిరంతరం నిఘా కొనసాగుతుంది అని, ఎవ్వరైనా పి.డి.ఎస్(చౌక బియ్యం) కొనడం, అమ్మడం చేస్తే సదరు వ్యక్తుల పై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం అని తెలిపియున్నారు.

ఈ తనిఖిలలో విజిలెన్స్ అధికారులు శ్రీనివాసరెడ్డి, భార్గవ మహేష్, సి.ఎస్.డి.టి అలిషా మరియు రెవెన్యూ, సివిల్ సప్లయ్స్ అధికారులు పాల్గొన్నారు .

## విద్యార్థులకు పూర్ణ ఫౌండేషన్ సభ్యుల ప్రోత్సాహకాలు



**బిక్కవోలు విశ్వం వాయిస్ న్యూస్**

తూర్పు గోదావరి జిల్లా బిక్కవోలు మండలం కొంకు దురు గ్రామంలో విద్యార్థులను ప్రోత్స హించే దాతలకు కొదవలేదని, వారు అందిస్తున్న సహాయ, సహకా రాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకోవాలని బిక్కవోలు మండల విద్యాశాఖాధికారి-2 పూర్ణచంద్రరావు అన్నారు. 2008-09 విద్యాసంవత్సరంలో పదవతరగతి విద్యను అభ్యసించిన ఇమ్మంది పూర్ణకుమార్ జ్ఞాపకార్థం వారి స్నేహితుల బృందం పూర్ణ ఫ్రెండ్స్ ఫౌండేషన్ పేరుతో ప్రస్తుత 10వ తరగతి విద్యార్థులకు ఒక ఎగ్జామ్ పాడ్, కంపాస్ బాక్స్, పెన్నులు, పెన్సిల్, ఎరేజర్, షార్పనర్, స్కేలు లతో కిట్ లను అందజేసారు. 40 మంది విద్యార్థులకు సుమారు 8 వేల రూపాయల విలువైన ఈ కిట్లను ఎమ్ ఈవో చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పూర్ణచంద్రరావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ రాబోయే పబ్లిక్ పరీక్షలలో మంచి మార్కులతో ఉత్తీర్ణులై పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకుని రావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మల్లిపూడి శ్రీనివాస్, పూర్ణ ఫ్రెండ్స్ ఫౌండేషన్ సభ్యులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## మార్చి 6న అన్ని ఓహెచ్ఎస్ఆర్‌లు శుభ్రం చేయండి: ఎంపిడిఓ కృష్ణ మోహన్

**అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్ :**




అల్లవరం ఎంపిడిఓ కార్యాలయంలో సోమ వారం మండలంలోని అందరు పంచా యతీ కార్యదర్శు లుకు ఎంపిడిఓ బి కృష్ణ మోహన్ సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ బి కృష్ణ మోహన్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఈ రోజు వీడియో కాన్ఫరెన్స్ ఇచ్చిన సూచనల మేరకు మండలం లోని 84 ఓహెచ్ఎస్ఆర్ టాంక్ లు ఈ నెల 6 వ తేదీ ఉదయం 8 గం నుండి మ 12 గం లోపు పూర్తిగా ఒకేసారి శుభ్రం చేయాలని కార్యదర్శులను ఆదేశించారు. ఇదొక మెగా డ్రైవ్ గా నిర్వహించి ఒకే రోజు పూర్తి చేయాలని ఇందుకు గాను 84 ఓహెచ్ఎస్ఆర్ లకు 84 మంది కార్యదర్శులు, పంచాయతీ సిబ్బంది, సచివాలయం సిబ్బంది ను మ్యాప్ చేస్తూ పర్యవేక్షణ నిమిత్తం ఎంపిడిఓ, తహశీల్దార్ , ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ , ఈఓ ఆర్డీ లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఈ మెగా డ్రైవ్ విజయవంతం చేయడానికి తగిన సంఖ్యలో పని వారు, బ్లీచింగ్ పౌడర్ ఇతర సామగ్రి సిద్ధం చేయాలి అని ఈఓ ఆర్డీ, ఏ ఈ ఆర్డబ్ల్యూఎస్ లను ఆదేశించడం జరిగింది. ఈ సమావేశంలో ఎంపిడిఓ బి కృష్ణ మోహన్, తహశీల్దార్ సునీల్ కుమార్, ఈ ఓ ఆర్ డి సత్యనారయణ, ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ స్వామి, కార్యదర్శులు రాజ్ మోహన్, శ్రీనివాస్, రాజా తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించుకుందాం

### - చైర్మన్ టి.కే. విశ్వేశ్వర రెడ్డి



**రాజమహేంద్రవరం, ఆంధ్ర సింహం ప్రతినిధి :**

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షించాలని రాజ మహేంద్రి విద్యా సంస్థల చైర్మన్ టి.కె. విశ్వేశ్వర రెడ్డి అన్నారు. మంగళ వారం రాజ మహేంద్రి మహిళా డిగ్రీ, పీ.జీ. కళాశాల ఎన్.ఎస్.ఎస్. యూనిట్ 1ఆధ్వర్యంలో స్థానిక రత్నంపేట స్లమ్ ఏరియాలో ప్రత్యేక సేవ శిబిరం ఐదవ రోజులో భాగంగా పర్యావరణ పరిరక్షణ - మొక్కలు నాటడం పై ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లకు రాజమహేంద్రి విద్యాసంస్థల చైర్మన్ టి.కే. విశ్వేశ్వర రెడ్డి అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు తో రాజమహేంద్రి విద్యాసంస్థల చైర్మన్ టీ.కే. విశ్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ మనం నివసిస్తున్న భూమి గ్లోబల్ వార్మింగ్ కి ఇప్పుడు ఎంతగానో గురవుతుందని అందువలన ప్రపంచ ప్రజలందరూ పర్యావరణ పరిరక్షణ చేస్తేనే ఈ గ్లోబల్ వార్మింగ్ తగ్గుతుందని చిన్నతనం నుండి పిల్లలకు పర్యావరణం పై అవగాహన కలిగేలా పాఠ్యాంశాలు కూడా ప్రభుత్వాలు పూర్తిస్థాయిలో తప్పనిసరిగా పెట్టాలని అన్నారు. ఈ సందర్భంగా రాజమహేంద్రి మహిళా డిగ్రీ మరియు పీ.జీ. కళాశాల ఎన్.ఎస్.ఎస్. యూనిట్ 1 ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు అందరూ పర్యావరణ పరిరక్షణ, మొక్కలు నాటడం పై ప్లకార్డులు పట్టుకొని ప్రజలకు అవగాహన కలిగించారు. తర్వాత మున్సిపల్ కాలనీ ఏరియాలో టీ.కే. విశ్వేశ్వర్ రెడ్డి, ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ చెట్లను నాటే కార్యక్రమం రాజమహేంద్రి మహిళా డిగ్రీ మరియు పీ.జీ. కళాశాల ఎన్.ఎస్.ఎస్. యూనిట్ 1 ఆధ్వర్యంలో జరుగుగా ఎన్.ఎస్.ఎస్. యూనిట్ 1 పి.ఓ డి.వి. వెంకటరావు, ఎన్.ఎస్.ఎస్. క్లర్క్ కే.ఎన్.వి సుధారాణి ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 10న గురుకులాలో ప్రవేశ పరీక్ష

**అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్ :**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల/ కళాశాలలో ఐదవ తరగతి మరియు ఇంటర్మీ డియట్ లలో ప్రవేశాలకు ఈనెల 10వ తారీఖున అనగా ఆదివారం పరీక్ష నిర్వహించుచున్నారు. ఐదవ తరగతిలో ప్రవేశ మునకు ఉదయం 9:30 ం12.30 వరకు అలానే ఇంటర్మీడియట్ లో ప్రవేశమునకు మధ్యాహ్నం 2.00 ం 4.30 వరకు పరీక్ష నిర్వహిస్తామని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల, కోడి ప్రిన్సిపాల్ ఎన్. శ్రీనివాస్ తెలిపారు. విద్యార్థులు తమ హాల్ టికెట్ కొరకు %ట్త్రిజూ:ఖజూఎత్టీుస్త్రషెవ్ ఖజూషటం౦% వెబ్సైట్ నందు డౌన్లోడ్ చేసుకోవాలని తెలిపారు. వివరాలకు 9704550038, 8501004035, 8374026639. నంబర్లకు సంప్రదించవలసిందిగా కోరారు.

## బేడ బుడగజంగాలను ఎస్సిలలో చేర్చేందుకు, సంక్షేమానికి కృషి చేస్తాం

### - బేడ బుడగజంగాలు నా బంధువులే - బేడ బుడగ జంగాల ఆత్మీయ కలయికలో మంత్రి చెల్లిబోయిన వేణుగోపాలకృష్ణ

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**

బేడ బుడగ జంగాలు నా బంధువులేనని వారి సంక్షేమానికి కృషి చేస్తానని బీసీ సంక్షేమ శాఖ మంత్రి చెల్లిబోయిన వేణుగోపాలకృష్ణ పేర్కొన్నారు. మంగళవారం రాత్రి బేడ బుడగ జంగం ల సంక్షేమ సంఘం తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు వీరపల్లి ఏసు ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం రూరల్ , కొంతమూరు బుడగ జంగాల కాలనీలో బేడ బుడగ జంగాల ఆత్మీయ కలయిక వీర్లపల్లి ఏసు మిత్రబృందం ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సమాచార, బీసీ సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీ నివాస వేణు గోపాలకృష్ణ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సిజిసి సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజమహేంద్రవరం పార్లమెంట్ ఇంచార్జ్ డాక్టర్ గూడూరి శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాజమహేంద్రవరం పార్లమెంట్ ఇంచార్జ్ గూడూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ జగన్ పిలుపు మేరకు రాజకీయాలకు వచ్చానని అన్నారు. కొంతమూరు బుడగ జంగాల కాలనీలో ఏ సమస్యలు ఉన్నప్పటికీ ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి, బేడా బుడగ జంగాల సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తామని అన్నారు. పార్లమెంట్లో బుడగ జంగాల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. సిజిసి సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి మాట్లాడుతూ మంత్రి వేణుగోపాలకృష్ణ మా కుటుంబంలో నుంచి వచ్చిన వ్యక్తి అన్నారు. వన్ మెన్ ఆర్మీగా వచ్చి అందర్నీ తన ఆర్మీగా మార్చుకునే వ్యక్తి మంత్రి అన్నారు. బేడ బుడగ జంగాలు సర్టిఫికెట్ల కోసం ఇబ్బందులు పడకుండా ఎన్నికలు అనంతరం ఎస్సీల్లో చేర్చేందుకు కృషి చేస్తామని అన్నారు. బీసీ సంక్షేమ శాఖ మంత్రి వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ జక్కంపూడి వేసిన మొక్కే ఈ వేణుగోపాలకృష్ణ అన్నారు. ఒక ఓటుకి 8 మంది పని చేస్తామని పేర్కొన్నారు. బేడ బుడగ జంగాలను ఎస్సీల్లో చేర్చే ప్రతిపాదన అమలు చేసిందుకు కృషి చేస్తానని అన్నారు. జనాభా లెక్కలు చేసి సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. బేడ బుడగ జంగాలకు స్థలాలు ఇచ్చే బాధ్యత నాది అని హామీ ఇచ్చారు. జంగాల కాలనీలో చర్చి, కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బేడ బుడగ జంగాల సంక్షేమ సంఘం తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు వీర్లపల్లి ఏసు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు మహమ్మద్ ఆరిఫ్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకులు నక్క శ్రీ నగేష్ స్థానిక నాయకులు కప్పిరి వెంకన్న, వీర్లపల్లి మార్కు, శివరాత్రి మహిమరావు,శివరాత్రి సిమోన్,విర్లపల్లి సెరబందు, వీర్లపల్లి జాన్, కప్పిరి లింగాలు, కర్రి చిన దుర్గారావు,విర్లపల్లి రాజు, ఎం చిన్ని,పేర్ల దుర్గారావు, కర్రి వెంకన్న, పంగిడి వెంకన్న,ముగ్గి వెంకటేసులు, విర్లపల్లి సల్మాన్,విర్లపల్లి ఇజ్రాయెల్,విర్లపల్లి పెద్ద వెంకన్న ,శివరాత్రి చిన ఓదలయ్య,శివరాత్రి శివ, కప్పిరీ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.







## మందులు పిచికారీలో డ్రోన్లు వినియోగించి వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చుకోవాలని రైతులకు పిలుపునిచ్చిన కలెక్టర్

**విశ్వం వాయిస్ న్యూస్**



వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతికతతో ఎరువులు పురుగు మందులు పిచికారి కొరకు ఫ్లయింగ్ డ్రోన్స్ వినియోగించడం వల్ల పెట్టుబడి వ్యయాలను తగ్గించి వ్యవసా యాన్ని లాభదాయకంగా మార్చు కోవాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా కోనసీమ రైతాంగానికి పిలుపు నిచ్చారు. మంగళవారం స్థానిక జి ఎం సి బాలయోగి స్టేడియం నందు అల్లవరం మండలం దేవగుప్తం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం వారు సమకూర్చిన 21 ఫ్లయింగ్ డ్రోన్లును జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వ్యవసాయ రంగంలో పెట్టుబడి తగ్గించాలని ఆలోచించిన విధంగానే వ్యోమిక్ డ్రోన్స్ వ్యవసాయ కిసాన్ తయారీలో రైతు సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని దక్షిణ భారత దేశంలో టాప్ వన్ ఫ్లయింగ్ సర్వీసెస్ కంపెనీగా నిలిచిందని అన్నారు. దేవగుప్తం పిఎసిఎస్ ఆస్తిగా సుమారు రెండు కోట్లు విలువతో 21 డ్రోన్స్ కొనుగోలు చేశారని ఆయన తెలిపారు. ఒక్కొక్కటి డ్రోన్ 6-8 నిమిషాలలో ఒక ఎకరానికి స్ప్రేయింగ్ ప్రక్రియ పూర్తి చేస్తుందన్నారు. ఈ పైలెట్ ప్రాజెక్టుగా కొనుగోలు చేసిన ఈ డ్రోన్స్ అద్దె ప్రాతిపదికన రైతులకు అందుబాటులో తేవడం జరుగు తుందని ఇప్పటివరకు మాన్యువల్ గా మామూలు స్ప్రేర్స్ ద్వారా ఒక్కొక్క ఎకరానికి వెయ్యి రూపాయలు పిచికారి ఖర్చుగా రైతులకు అయ్యేదని, ఈ డ్రోన్ టెక్నాలజీ తో ప్రస్తుతం ఎకరాకు 300రూపాయలతో పిచికారి పూర్తవుతోందన్నారు, ప్రస్తుతం వ్యవసాయ రంగంపై ఆధారపడిన కూలీల సంఖ్య, మానవ వనరుల కొరత నేపథ్యంలో ఈ యొక్క సాంకేతికతను అందిపుచ్చు కొని వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలని ఆయన సూచించారు. రైతులు గ్రూపుగా ఏర్పడి 10 లక్షలు విలువ చేసే ఈ యొక్క డ్రోనును కొనుగోలు చేయవచ్చునని దీనిలో ఒక లక్ష రూపాయలు గ్రూపు వాటాగా నాలుగు లక్షల రూపాయలు సబ్సిడీ రూపంలోనూ ఐదు లక్షలు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు రుణంగాను అందిస్తుందని ఈ రుణాన్ని ఏడు సంవత్సరాల కాల పరిమితిలో చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఈ డ్రోన్ ద్వారా(1) నానో ఎరువులు అయిన యూరియా డిఏపి, మరియు (2)క్రిమిసంహారక మందులు సమపాళ్లలో తక్కువ కాలవ్యవధిలో తక్కువ ఖర్చుతో పిచికారి చేస్తూ సకాలంలో క్రిమి కీటకాల వ్యాప్తిని అరికడుతూ పంటలను క్రిమి కీటకాలు భారి నుండి కాపాడుకోవచ్చునన్నారు వ్యోమిక్ కంపెనీవారు ఏడు సంవత్సరాల పాటు ఉచిత సర్వీసింగ్ కూడా అందిస్తారని ఆయన తెలిపారు. ఫామ్ మెకానైజేషన్ రంగంలో ఇదోక చారిత్రాత్మక ఘట్టమని ఈ యొక్క విధానాన్ని కోనసీమ జిల్లా వ్యాప్తం గా అందుబాటులో తెచ్చేందుకు యోచన చేయడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ డ్రోన్ ఎంతో సమర్థవంతంగా తక్కువ సమయంలో ఒక పద్ధతి ప్రకారం పిచికారి చేస్తుందని స్పష్టం చేశారు రాష్ట్ర అగ్రి మిషన్ సభ్యులు జిన్నూరి రామారా వు మాట్లాడుతూ ప్రతి మండలంలో ఒక డ్రోన్ ఉండేలా ప్రభుత్వం ఆలోచన చేసిందని ప్రస్తుత పరిస్థితులలో మానవ వనరుల కొరత మరియు మానవ వనరుల ఖరీదు దృష్ట్యా ఈ యొక్క టెక్నాలజీతో రైతాంగానికి అన్ని విధాలుగా మేలు చేకూరుతు %శీ%దన్నారు. అదేవిధంగా యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతా యన్నారు మధ్యప్రదేశ్లో ఈ టెక్నాల జీ అందుబాటులో తేవడం జరిగిం దని సమయం సొమ్ములు ఆదా అవడంతోపాటు తక్కువ పెట్టుబడి తో మంచి దిగుబడులను సాధించ వచ్చున్నారు. మాన్యువల్ విధానంలో ఒక ఎకరాకు పిచికారికి 150 నుండి 200 లీటర్లు నీరు అవసరం ఉంటుం దని ఈ డ్రోన్ సహాయంతో 10 లీటర్ల నీటితో ఎకరాకు స్ప్రేయింగ్ పూర్తి చేయవచ్చునన్నారు ఒక రోజులో 40 ఎకరాలలో పిచికారి ఈ డ్రోన్ సహాయంతో పూర్తి చేయవచ్చును అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి బోసు బాబు జిల్లా సహకార అధికారి రాధాకృష్ణా రావు వైయస్సార్సీపి రైతు విభాగపు కార్యదర్శి కే త్రినాథ్ రెడ్డి, రైతులు వెంకటేశ్వరరావు ప్రభాకర్ రావు వ్యోమిక్ కంపెనీ తదితరులు పాల్గొన్నారు.

## రాపాక గ్రామ సచివాలయంలో ఉపయోగంలో లేని కలర్ ప్రింటర్ గ్రామస్తులు వేడుకుంటున్నా స్పందించని అధికారులు





**సీతానగరం,విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పు గోదావరి జిల్లా సీతానగరం మండలంలో గతంలో మేజర్ పంచాయితీగా రఘుదేవపురం ఉండడంతో రఘుదేవపురం,రాపాక శ్రీరామనగరం,నల్లగొండ గ్రామాలు ఉండేవి. అయితే రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ప్రతిష్టాత్మక నిర్ణయంతో గ్రామాలను అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో ప్రజలకు అన్ని సౌకర్యాలు చేరువలో ఉండాలనే ఆకాంక్షతో సచివాలయాల వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగింది. అయితే రాపాక గ్రామపంచాయతీ నందు సచివాలయ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడంతో నల్లగొండ గ్రామపంచాయతీ నందు జనాభా శాతం తక్కువగా ఉండడం వలన రాపాక గ్రామపంచాయతీకి సుమారు ఎనిమిది కిలోమీటర్ల దూరంలో ఉన్న నల్లగొండ గ్రామవాసులందరూ రాపాక సచివాలయానికే వచ్చి నవరత్నాల వినియోగాలపై,క్యాస్ట్,ఇన్కమ్,పంట బీమా పథకాలపై ఆన్లైన్ వంటి సౌకర్యాలను వినియోగించుకోవాలని మండలాధికారులు ఆదేశించడం జరిగింది. రఘుదేవపురం శ్రీ సచివాలయం నందు కొన్ని వారాలుగా కలర్ ప్రింటర్ పనిచేయకపోవడంతో పలు సర్టిఫికెట్ల విషయంలో నల్లగొండ గ్రామం నుంచి వచ్చే ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. అలాగే పంట భీమా,పంట భూముల ఆన్లైన్ వంటి సౌకర్యాలను వినియోగించుకోవడంలో రైతులు పడే ఇక్కట్లు,ఇబ్బందులు అంతా ఇంతా కాదు. ఈ సచివాలయం నందు ప్రజలు ఎదుర్కొం టున్న సమస్యలను పంచా యతీ కార్యదర్శి, మండల అధికారుల దృష్టికి తీసుకు వెళ్లినా పట్టించు కోకపో వడంపై నల్లగొం డ,రాపాక గ్రామ ప్రజలు ఆవేదన చెందుతు న్నారు. నల్లగొండ గ్రామ పంచాయతీలో పారిశుధ్య కార్మికులు లేకపోవడం హాస్యాస్పదంగా ఉందని పలువురు ప్రతిపక్ష నేతలు, ప్రజా సంఘాలు తెలియజేస్తున్నాయి. రాపాక పంచాయతీలో పారిశుధ్య కార్మికులకు సరిగా జీతాలు చెల్లించని సందర్భాలు అందరికీ తెలిసినవే? కానీ ఈ రెండు పంచాయతీల నందు అధికారులు మాత్రం క్రమం తప్పకుండా ఎవ్వరినీ విడిచిపెట్టకుండా ఇంటి పన్ను మరియు కుళాయి పన్నులు వసూళ్ళలో ఎలాంటి రాజీ పడడం లేదు. ఇక్కడ అధికారుల తీరు చూస్తుంటే నిమ్మకు నీరెత్తినట్లుగా ఉందని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. నేటి రాష్ట్ర ముఖ్యమంత్రి అన్ని సౌకర్యాలు గ్రామాల్లోనే ప్రజలకు అందించాలనే ఉద్దేశాన్ని సచివాలయాల్లో కనీసం స్టేషనరీని అందించకపోవడంలో మండల అధికారుల నిర్లక్ష్యం చాలా బాధాకరమని ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి. ఏది ఏమైనా ఇలాంటి నిర్లక్ష్యపు వైఖరి వలన ప్రజలు ఇబ్బందులు పడకుండా తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి ముదురుతున్న ఎండలకు ప్రజలు వడగాల్పులకు గురికాకుండా ఇక్కడ జరగని ఆన్లైన్ వేరే పంచాయతీలకు వెళ్లి అక్కడా కూడా నిరాశ చెందే పేద ప్రజల ఇబ్బందులను గుర్తుంచుకొని రఘుదేవపురం శ్రీ సచివాలయం నందు కబోర్డు ఎక్కిన కలర్ ప్రింటర్ను మరమ్మతులు చేసి ఆన్లైన్ అవసరాలను తీర్చాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## హనుమాన్ వ్యాయామశాలను సందర్శించిన ప్రముఖ సినీ దర్శకుడు ఎస్వీ. కృష్ణారెడ్డి

**బిక్కవోలు విశ్వం వాయిస్ న్యూస్**



తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం తొస్సిపూడి గ్రామంలో గల హనుమాన్ వ్యాయామశాలను ప్రముఖ సినీ దర్శకుడు, నిర్మాత ఎస్వీ.కృష్ణారెడ్డి నేడు సందర్శించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి ఆధునిక కాలంలో ప్రతి మనిషికి వ్యాయామం ఎంతో అవసరమని ప్రస్తుత రోజుల్లో మనిషి కి ఎన్నో మానసిక ఒత్తిడిలు ఎదుర్కొం టున్నాము. వాటి వల్ల మనిషి అనేక రకాల వ్యాధులకు గురవుతున్నారని అవి తట్టుకుని మనిషి శారీరకంగా, మానసికంగా ఆరోగ్యం గా ఉండాలి అంటే ప్రతిరోజు వ్యాయామం అనేది తప్పనిసరిని వ్యాయామం చేయాలంటే మన ఇంట్లో అన్ని పరికరాలు అందుబాటులో ఉండకపోవచ్చుని,ఇలాంటి వ్యాయామశాలలో ఆధునిక పరికరాలు అందుబాటులోకి తెచ్చి సామాన్యుడికి అందుబాటు రుసుము తీసుకుంటూ సీనియర్ కోచ్ ని నియమించి తగు జాగ్రత్తలతో హనుమాన్ జిమ్ సెంటర్ నడుపుతున్న యాజమాన్యాన్ని అభినందించారు

## మహాశివరాత్రి సందర్భంగా (సిసిఎల్) చెన్నమల్లేశ్వరా క్రికెట్ లీగ్



**విశ్వం వాయిస్ న్యూస్ అమలాపురం టౌన్**

శివరాత్రి సందర్భంగా చెన్నమల్లేశ్వరా క్రికెట్ లీగ్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా లో మొట్ట మొదటి సారిగా ఫ్లడ్ లైట్స్ వెలుగుల్లో (సిసిఎల్) ప్రారంభమైంది. నాలుగు రోజుల పాటు సాగనుంది. విజేతలకు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా చేతుల మీదుగా బహుమతులు ఈ నెల 8 వ తేదిన అందించనున్నారు. ఈ (సి సి ఎల్) ప్రతీ సంవత్సరం ప్రతిష్టాత్మకంగా నెలకొల్పాలని అదేవిధంగా అందరి ప్రోత్సాహంతో ముందుకు తీసుకు వెళతామని చెన్న మల్లేశ్వరా యూత్ తెలియజేశారు ఈ కార్యక్రమం ప్రతీ సంవత్సరం వైభవంగా జరగాలని క్రికెట్ అభిమానులు కోనసీమ వాసులు కోరుకుంటున్నారు

## అచ్చన్ననాయుడుని మర్యాద పూర్వకంగా కలిసిన తెదేపా నేతలు

### ఎమ్మార్పీఎస్ కు ఒక ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలి



**అంబాజీపేట ( విశ్వం వాయిస్ న్యూస్ )**

రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కింజారపు అచ్చన్ననాయుడుని విజయవాడ కరెన్సీ నగర్ లో మంగళవారం ఆయన స్వగృహంలో పి. గన్నవరం నియోజకవర్గం తెదేపా ఎమ్మార్పీఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసారు. ఇటీవల కాలంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్ సి కార్యనిర్వాహ కార్యదర్శి గా నియమితులైన అంబాజీపేట మండలం పెదపూడి గ్రామానికి చెందిన పెదపూడి శ్రీనివాసరావు, అయినవిల్లి గ్రామం నేదునూరు గ్రామానికి చెందిన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ రాష్ట్ర హెచ్ఆర్డి సభ్యులు నేదునూరి వీర్రాజు తో అచ్చన్న నాయుడు ని మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువాలతో, పూలమాలతో సత్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పి గన్నవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ, జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి స్థానికులకే ఇవ్వాలని తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో తెలుగుదేశం పార్టీ లో ఎమ్మార్పీఎస్ కు కనీసం ఒక ఎమ్మెల్యే టికెట్ అయినా ఇవ్వాలని అచ్చన్న నాయుడుతో చెప్పారని తెలిపారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మంద రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## టి.సుబ్బలక్ష్మి కి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర ఎస్సీ ఎస్టీ ఉద్యోగ సంఘాల



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:**

తూర్పుగోదావరి జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహ అధికారుల సంఘం నూతన కార్యదర్శిగా ఎన్నిక కాబడిన టి.సుబ్బలక్ష్మి కి ఆమె స్వగృహంలో శుభాకాంక్షలు తెలియపర్చడమైనది. శు భాకాంక్షలు తెలిపిన వారిలో రాష్ట్ర ఎస్సీ ఎస్టీ ఉద్యోగ సంఘాల ప్రెసిడెంట్ కోరుకొండ చిరంజీవి రైట్స్ ప్రొటెక్షన్ రాష్ట్ర అధ్యక్షులు తాళ్లూరి బాబు రాజేంద్రప్రసాద్, రత్నం ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ధారా యేసురత్నం, మాజీ మున్సిపల్ ఉద్యోగి ఉసురుమర్తి రామారావు, కర్రి వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## మండల పరిధిలో పోలియో విజయవంతం



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పు గోదావరి జిల్లా సీతానగరం మండలంలో పోలియో వ్యాధిని నిర్మూలించేందుకు ఐదేళ్ల పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలని డాక్టర్లు చైతన్య,ఎన్ రాజు అన్నారు. మండల పరిధిలోని అన్ని గ్రామాలలో చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్లు చైతన్య,రాజు మాట్లాడుతూ భయంకరమైన పోలియో వ్యాధిని నిర్మూలించేందుకు దేశవ్యాప్తంగా ప్రతి ఏడాది ఐదేళ్ల లోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేస్తున్నారని చెప్పారు. నిండు జీవితానికి రెండు చుక్కలు అందులో భాగంగా పోలియో చుక్కల కార్యక్రమం విజయవంతంగా నిర్వహించినట్లు వివరించారు. ఈ నేపథ్యంలోనే రాపాక గ్రామ పంచాయితీ ఏఎన్ఎం తగరం రోజామణి తెలియజేస్తూ మార్చి మూడున రాపాక ఎంపీపీ స్కూల్ నందు పల్స్ పోలియో ప్రోగ్రాం జరిగిందని అలాగే నాలుగు,ఐదో తారీకులలో ఇంటింటికీ వెళ్లి పూర్తిస్థాయిలో పిల్లలను గుర్తించి పోలియో చుక్కల కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్ ఎల్ హెచ్ పి పలివెల చిన్నారి,ఆశా వర్కర్లు పెనుబోయిన వెంకటలక్ష్మి,అత్తిలి సాయి,నల్లగొండ గ్రామపంచాయతీ ఆశా వర్కర్ నక్కా బేబీ,అంగన్వాడీ కార్యకర్త మాజేటి మంగ,పోలియో చుక్కల వినియోగంలో బాలుడు సనమండ్ర గౌతమ్ రాజ్ పాల్గొన్నారు.

## మనమూ పాలకులమవుదాం

### స్వతంత్ర జనతా పార్టీ అభ్యర్థి బర్రే ఆనందకుమార్



**సీతానగరం , విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పు గోదావరి జిల్లా సీతానగరం మండలం వ్ర ర ం షో త్త వ ట్నం గ్రామంలో స్వతంత్ర జనతా పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బర్రె ఆనంద కుమార్ పర్యటించారు. నేను రాజానగరం నియోజకవర్గంలో స్వతంత్ర జనతాపార్టీ తరపున ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నానని ప్రతీ ఇంటికి వెళ్లి ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. నన్ను గెలిపిస్తే రాజానగరం నియోజకవర్గంలో వేల ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని నిరుపేదలైన ఒక్కొక్క కుటుంబానికి ఎకరం భూమి చొప్పున రాజ్యాంగబద్ధంగా పంచే ప్రయత్నం చేస్తానన్నారు. ప్రతి ఒక్కరికి నాణ్యమైన వైద్యం అందించడమే నా బాధ్యతని, కార్పొరేట్ స్థాయి విద్యను ప్రభుత్వ పాఠశాలల్లో అందేలా చేస్తానన్నారు. నిరుద్యోగ యువతకు చిన్నతరహా పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగ సమస్యను పారద్రోలతా నన్నారు. అణగారిన వర్గాలకు అధికారం అందినప్పుడే అభివృద్ధి అందరికీ సమానంగా పంచబడుతుంది అని అన్నారు. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో నాకు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఆయనతోపాటు స్వతంత్ర జనతా పార్టీ మరియు రూల్ ఆంధ్ర మూమెంట్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిట్టబ్బాయి విగ్రహావిష్కరణ సభలో ఎంపీ కి అవమానం

**విశ్వం వాయిస్ న్యూస్ అమలాపురం టౌన్**

అమలా పురం పార్లమెంట్ సభ్యురాలు చింతా అనురాధకు అవమానం జరిగింది. కనీసం పార్ల మెంటు సభ్యురాలుకు మైక్ దక్కలేదు. మంత్రి విశ్వరూప్ ఈ విధంగా వ్యవహరించడం పట్ల ఎంపీ వర్గం ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. వివరాల్లోకెళ్తే దివంగత నేత కుడుపూడి చి ట్ట బ ్బ ం ు ి విగ్రహావిష్కరణ కు ఉభయగోదావరి జిల్లాల ఇన్చార్జి మిథున్ రెడ్డి విచ్చేశారు. మంత్రి విశ్వరూపు ఈ సభకు అధ్యక్షత వహించారు. 20 మంది పైబడి వ్యక్తులతో మాట్లాడించిన మంత్రి పార్లమెంట్ సభ్యురాలుకు కనీసం మాట్లాడే అవకాశం ఇవ్వలేదు. ఒక దశలో ఎంపీ అనడంతో లేచి నిలబడిన ఆమెకు మైక్ ఇవ్వకుండా భరత్ అనడం తో ఆమె మిన్న కుండి పోయారు. చివరిలో అవకాశం ఇస్తారని ఆమె ఎదురు చూసారు. కనీసం ఇవ్వకుండా అవమాన పరిచ్చారని ఆమె వర్గం ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. ఏడాది కాలంగా చిట్టిబ్బాయి విగ్రహం తయారు అయ్యి కనీసం పైలాన్ నిర్మాణం మంత్రి తో సహా ఎవరు పట్టించుకోక పోవడంతో ఎంపీ అనురాధ 5 లక్షలు ఇచ్చి ఈ కార్యక్రమం చేస్తే ఆమెను అవమానపరచడం కరెక్ట్ కాదని వైసీపీ నేతలు అంటున్నారు.




## ప్రైవేట్ ఎలక్ట్రికల్ నూతన కార్యవర్గం

**ఏలేశ్వరం. మార్చి0 5. విశ్వంవాయిస్ న్యూస్...**

ఏలేశ్వరం స్థానిక సాయిబాబు మెట్ట వద్ద ప్రైవేట్ నవ యువ పవర్ ఎలక్ట్రికల్ వర్కర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ మంగళవారం ఎంపికయింది గౌర అధ్యక్షులుగా ఆర్. వి కృష్ణకుమార్, అధ్యక్షులు జె ఎస్ కే శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఎస్ యు రాజు, కార్యదర్శిగా సిహెచ్ సత్యనారాయణ, సహ కార్యదర్శి కే చిన్న, ట్రెజరర్ గణేష్, రాష్ట్ర అధ్యక్షులు శ్రీహరి రావు, రాష్ట్ర నాయకులు కేఎల్ రాజ్, సిహెచ్ నారాయణ మరియు వివిధ సంఘాల సభ్యుల సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాకినాడ జిల్లా లోని అతి పెద్ద ఎలక్ట్రికల్ యూనియన్ భవనాన్ని నిర్మించనిర్మాణానికి. భవన నిర్మాణానికి స్థానిక కౌన్సిలర్ సుంకర రాంబాబు ఎలక్ట్రికల్ యూనియన్ వారికి పూర్తి సహకారం అందించారు. సమస్యలను పరిష్కారం చేసే విధంగా మా సహకారం ఎప్పుడూ ఉంటుందని వారు కొనియాడారు



## కుడిపూడి చిట్టబ్బాయి విగ్రహ ఆవష్కరణ

**విశ్వం వాయిస్ న్యూస్ అమలాపురం టౌన్**

అమలాపురం మాజీ శాసన సభ్యులు కుడుపూడి చిట్టబ్బాయి కాంస్య విగ్రహాన్ని అవిస్కరణ సందర్భంగా ఆయన విగ్రహాన్నికి పూల మాలలు వేసి నివాళిలు అర్పించిన భారతీయ జనతా పార్టీ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా వెంకట సుబ్బారావు, భారతీయ జనతా యువమోర్చా ప్రధాన కార్యదర్శి బొంతు శివాజీ , ఉపాధ్యక్షులు నందూరి శ్రీరామ్, అర్ టి ఐ జిల్లా కన్వీనర్ అరిగెల తేజ వెంకటేష్, బిజెపి ఉప్పలగుప్తం మండల అధ్యక్షులు నల్లా సత్తిబాబా తదితరులు శ్రద్ధాంజలి ఘటించారు.



# నియోజకవర్గంలో శిలాఫలకాలకే పరిమితం కాదు

### కొత్తపేట నియోజకవర్గ సర్వతోముఖాభివృద్దే ధ్యేయం సంక్షేమంతో పాటూ అభివృద్ధి చేసిచూపిస్తున్నాం ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి

**కొత్తపేట మార్చి 5 విశ్వం వాయిస్ న్యూస్.**

గతంలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమం, అభివృద్ధి చేసి చూపించామని ప్రభుత్వ విప్ మరియు శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. కొత్తపేట నియోజకవర్గంలో సుమారు 4 కోట్ల రూపాయలు విలువైన రోడ్ల నిర్మాణ పనులను ఆయన కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో గత ప్రభుత్వ హయాంలో వెయ్యలేక కేవలం శిలాఫలకాలకే పరిమితమైన చాలా వరకు రోడ్లను నిర్మించి చూపించామని రావులపాలెం లోని పలివెల మీడియం డ్రైన్ పనులు గత ప్రభుత్వంలో కేవలం శిలాఫలకం మాత్రమే వేస్తే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో పని పూర్తి చేసి చూపించామని, ముమ్మిడివరప్పాడు రోడ్డు పనులు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించామని,అలాగే మలాపురం బొబ్బర్లంక రోడ్డు వెలుచెరు నుండి బొబ్బర్లంక వరకు అర్జెంట్ రిపేర్లు చేయుటకు అంచనా విలువ 40 లక్షల రూపాయలు, రాజవరం పొదలాడ రోడ్డు బొబ్బర్లంక నుండి అంకంపాలెం శివారు వరకు అర్జెంట్ రిపేర్లు చేయుటకు అంచనా విలువ 40 లక్షల రూపాయలు, ఊబలంక నుండి ర్యాలీ వెళ్ళు రోడ్డు రిపేర్లు చేయుటకు అంచనా విలువ 10 లక్షల రూపాయలు,ర్యాలీ నుండి బుల్లియరేవు పాటి చెరువు మీదుగా అంకంపాలెం వెళ్ళు రోడ్డు అర్జెంట్ రిపేర్లు చేయుటకు అంచనా విలువ 37 లక్షలు,గోపాలపురం నుండి పూరేటి వారి చెరువు లక్ష్మీ పోలవరం మీదుగా పొడగట్లపల్లి వెళ్ళు రహదారి అర్జెంట్ రిపేరు చేయుటకు అంచనా విలువ 40 లక్షలు, ఉచ్చిలి నుండి వద్దిపర్రు వెళ్ళు రహదారి అర్జంట్ రిపేర్లు చేయుటకు అంచనా విలువ 10 లక్షల రూపాయలతో పనులు ప్రారంభించామని త్వరితగతిన పనులు పూర్తిచేసి



నమ్మి గెలిపించిన ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని అన్నారు. టీడీపీ పాలకులలా మేనిఫెస్టో మాయం చేసి ఇప్పుడు అంత కన్నా ఎక్కువ ఇస్తాం అని చెప్పే కళ్ళబొల్లి కబుర్లు నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని, ఇచ్చిన హామీలు తుంగలో తొక్కే పద్ధతి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ది కాదు అని, ఇచ్చిన హామీలు అమలు చేసి మంచి జరిగితేనే ఓటు వెయ్యండి అని అడిగే దమ్మున్న నాయకుడు జగన్ అని అన్నారు.ప్రజలకు ఇంత మంచి చేస్తున్నా ప్రతిపక్షాలు ఎక్కడా ఒక అవినీతి మచ్చ వెయ్యలేక ప్రతీ పనిలో ఆటంకాలు కలిగించారని అయినా హామీలు నెరవేర్చి ప్రజలలో బలమైన నాయకుడిగా ముద్రవేసుకున్నారని, 2024లో ప్రజా ప్రభుత్వం దిశగా అడుగులు వేస్తున్నారని, మరలా జగన్మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రిగా చేసుకోవాలని పిలుపునిచ్చారు.

# ఉజ్వల పథకం లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ కనెక్షన్లు అందజేత

**రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:**

రాజమహేంద్రవరం రూరల్ కాతేరు మల్లయ్యపేట శ్రీలక్ష్మి గ్యాస్ ఏజెన్సీ ఆద్వర్యంలో వందలాది ఉజ్వల పథకం లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ కనెక్షన్లు పంపిణీ కార్యక్రమం మరియు భారత్ రైస్ ,పప్పులు ,భారత్ ఆటా నిత్యావసర వస్తువుల పంపిణీ కార్యక్రమం బిజెపి నాయకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ తూర్పుగోదావరిజిల్లా అధ్యక్షుడు బొమ్ముల దత్తు,రాష్ట్ర ఉపాధ్యక్షురాలు రేలంగి శ్రీదేవి,ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కురగంటి సతీష్ ,ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కాలెపు సత్యసాయి రామ్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి పన్నల వెంకటలక్ష్మి ,యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు కందికొండ రమేష్ , అసెంబ్లీ కో కన్వీనర్ యానాపు ఏసు , సీనియర్ నాయకులు కొల్లి నరశింహరారావు మరియు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు బొమ్ముల దత్తు మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీ పేద ,మధ్యతరగతి మహిళలకు లబ్దిచేకూరిలా ఉజ్వల పథకం ద్వారా ఉచిత గ్యాస్ కనెక్షన్లు ఇవ్వడం జరుగుతుంది అని , ఉచిత గ్యాస్ కనెక్షన్లు తో ప్రతి సిలిండర్ పై మూడు వందల సబ్సిడీ ఇస్తున్నంన ఈ పథకాన్ని ప్రతి మహిళలు ఉపయోగించుకోవాలని అన్నారు.

రాష్ట్ర ఉపాధ్యక్షురాలు రేలంగి శ్రీదేవి మాట్లాడుతూ దేశంలో నరేంద్రమోదీ ప్రధాని అయిన తర్వాత 70 శాతం ఉన్న గ్యాస్ కనెక్షన్లు



100 శాతం కు చేరుకున్నాయని , పేద మధ్యతరగతి మహిళలు కట్టెల పొయ్యి లు ఉపయోగిస్తూ శ్వాస కోశ సంబంధిత వ్యాధులు బారిన పడుతున్నారని గమనించిన ప్రధాని ప్రతి ఇంటి మహిళకు గ్యాస్ కనెక్షన్లు ఉండాలని ఉజ్వల పథకం దేశ వ్యాప్తంగా అమలుచేస్తున్నారని ,ఈ పథకాన్ని ప్రతి ఒక్కరూ తప్పకుండా వినియోగించు కోవాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వీరా వీరాంజనేయులు ,రుత్తుల చినబాబు ,పిచ్చుక రాంబాబు ,తాడి కోటేశ్వరరావు ,వర్ధిని ,గోరంట్ల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ఖర్చుల అంచనా పై వివిధ ఏజెన్సీస్‌తో సమావేశం

### - అభ్యర్థులు చేసే ఎన్నికల ఖర్చుల నిమిత్తం వివరాలూ సేకరిస్తున్నాం - జేసి తేజ్ భరత్

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్**

సార్వత్రిక ఎన్నికలలో అసెంబ్లీకి, పార్లమెంటు తరపున వివిధ రాజకీయ పార్టీలు తరపున నిలబడే అభ్యర్థులు చేసే ఖర్చులకు చెందిన ధరలు వివరాలు పై సంభందిత ఏజెన్సీలు యూనియన్ ప్రతినిధులతో సమావేశం నిర్వహించడం జరిగిందనీ జిల్లా జాయింట్ కలెక్టర్, జిల్లా కోనుగోలు కమిటి చైర్మన్ ఎన్. తేజ్ భరత్ తెలియ జేశారు. మంగళవారం సాయంత్రం కలక్టరేట్ సమావేశ మందిరంలో హోటల్ మేనేజ్మెంట్, లాడ్జిలు, ప్రింటర్స్, ఫ్లెక్సీ, ఫోటో గ్రాఫర్స్, విడియో గ్రాఫర్స్, సిటీ కేబుల్ నెట్ వర్క్, రవాణా ప్రతినిథులు, తదితరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తేజ్ భరత్ మాట్లాడుతూ, ఎన్నికలను అత్యంత పారదర్శకంగా నిర్వహించే క్రమంలో ఆయా అభ్యర్థులు చేసే ఖర్చులకు చెందిన సమగ్ర సమాచారం తెలుసుకునేందుకు , వాటికి వారూ చేసే ఖర్చుల వివరాలు ఆడిటింగ్ చేయడం జరుగుతుందని అన్నారు. జిల్లాలోనే వివిధ రకాల ఖర్చుల నిమిత్తం వారు నిర్ధారించిన ధరలను ఆయా అభ్యర్థుల ఖాతాలకు జమ చెయ్యడం జరుగుతుందని అన్నారు. శాసన సభ్యులు రూపాయలు 40 లక్షలు , ఎంపీ రూపాయలు 95 లక్షలు వరకు మాత్రమే ఖర్చు చేయడానికి అవకాశం ఉందని అన్నారు. ఆ మేరకు అభ్యర్థుల ఖర్చులను తనిఖీ చేసే బృందాలు వాటినీ ఆడిటింగ్ చేయడం జరుగుతుందని అన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే హోటల్ మేనేజ్మెంట్, లాడ్జిలు, ప్రింటర్స్,ఫ్లెక్సీ,ఫోటో గ్రాఫర్స్, వీడియో గ్రాఫర్స్, సిటీ కేబుల్ నెట్ వర్క్, రవాణా వ్యవస్థ ద్వారా ధరలను పేర్కొనడం జరిగిందని,వాటినీ జిల్లా పరిధి లో యూనియన్స్




ద్వారా ధరలను నిర్ధారణ చేసుకోవడం జరుగుతోందని అన్నారు. వివిధ ప్రచారాలు నిర్వహించే క్రమంలో తప్పని సరిగా ముద్రించే కరపత్రాలు సంఖ్య , గోడ ప్రతుల సంఖ్య, ప్రింటింగ్ కోరిన వారీ వివరాలు, ప్రింటర్ వివరాలు తప్పని సరి అన్నారు. అనధికారికంగా ప్రచురణ, ప్రసారం చేయడం ఉల్లంఘన కింద పరిగణిస్తారని తేజ్ భరత్ పేర్కొన్నారు. కేబుల్ టీవీ లలో ప్రసారం అయ్యే స్క్రోలింగ్, ప్రకటన లు సమాచారం తెలుసుకున్నట్లు పేర్కొన్నారు. సభలు సమావేశాలు నిర్వహించే క్రమంలో ఖర్చులను అంచనా వేసి అభ్యర్థుల ఎన్నికల ఖర్చుగా చూపడం జరుగుతుందనీ అన్నారు.

# 800 లీటర్ల బెల్లపూట ధ్వంసం



**ఏలేశ్వరం మార్చి0 5 .విశ్వం వాయిస్ న్యూస్...**

ఏలేశ్వరం: స్థానిక ప్రత్తిపాడు ఎస్ఈబి స్టేషన్ పరిధిలో స్టేషన్ పరిధిలో నాటు సార స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఈబీ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్ చిరంజీవి తెలిపిన వివరాలు ఏలేశ్వరం మండలం అప్పన పాలెం గ్రామంలో 50 లీటర్లు నాటు సారా మోటర్ సైకిల్ స్వాధీనం చేసుకున్నారు. వ్యక్తిపై కేసు నమోదు చేశామన్నారు .800 లీటర్ల బెల్లపూట ధ్వంసం చేశారు. అంతేకాకుండా ప్రతిపాడు మండలం ఒమంగి గ్రామంలో 20 లీటర్ల నాటు సారాతో ఓ వ్యక్తిపై కేసు నమోదు చేశారు. ఈ దాడుల్లో ఎస్ ఈ బి ప్రత్తిపాడు సబ్ ఇన్స్పెక్టర్ ఎం ఆశాలత, హెడ్ కానిస్టేబుల్స్ వెంకన్న దొర, కృష్ణ అర్జునరావు, కానిస్టేబుళ్లు రాజు, సలాం, దొరబాబు, రాంబాబు పాల్గొన్నారు.

# 400 గ్రామాలకు దత్తత. సునీల్...

**ఏలేశ్వరం. మార్చి0 5 .విశ్వం వాయిస్ న్యూస్...**

ఏలేశ్వరం: కాకినాడ పార్లమెంట్ పరిధిలోని 400 గ్రామాలను దత్త తీసుకుని గ్రామానికి కోటి రూపాయలు చొప్పున తన సొంత నిధులతో అభివృద్ధి చేస్తానని కాకినాడ నియోజకవర్గం అభ్యర్థి చలమలచెట్టి సునీల్ అన్నారు. ప్రత్తిపాడులో నియోజకవర్గ ఇన్చార్జ్ వరుపుల సుబ్బారావు అధ్యక్షుడు జరిగిన సిద్ధం సభకు ఆయన ముఖ్య అతిథిగా ఇచ్చేశారు. ఈ సందర్భంగా సునీల్ మాట్లాడుతూ పార్లమెంటు పరిధిలో పెద్ద ఎత్తున ఫ్యాక్టరీలు తీసుకొచ్చి నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన చేపడతామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్సీ అనంత ఉదయ భాస్కర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు తిరిగి ఆయనను ముఖ్య మంత్రిగా గెలిపిస్తాయని దేమా వ్యక్తం చేశారు. పరుపుల సుబ్బారావు మాట్లాడుతూ ప్రత్తిపాడు నియోజకవర్గంలో అస్తవ్యస్తంగా మారిన రహదారుల నిర్మాణానికి, ఏలేరు, సుబ్బారెడ్డి సాగర్ ఆధునికరణకు, గ్రామాలలో మౌలిక వసతులు కల్పనకు తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గొల్ల క్రాంతి సుధాకర్, జడ్పిటిసి బెహరా రాజరాజేశ్వరి నియోజకవర్గ నలుమూల నుండి వచ్చిన సర్పంచులు ఎంపిటీసీలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## రాజమండ్రి రూరల్ నియోజకవర్గంలో పోలీస్ కవాతు

### - సైనిక దుస్తుల్లో ప్రత్యేక ఆకర్షణ గా చిన్నారి

**ధవళేశ్వరం,విశ్వం వాయిస్ న్యూస్:**



కేంద్ర సాయుధ దళాలు మరియు స్థానిక పోలీసు వారిచే రాజమండ్రీ అసెంబ్లీ నియోజక వర్గంలో ఫ్లాగ్ మార్చ్ ఫాస్ట్ నిర్వహిం చటం జరిగిందని రూరల్ నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి ఎన్. తేజ్ భరత్ తెలిపారు. మంగళవారం సాయంత్రం ధవళేశ్వరం ఐవో సీఏల్ కాలనీ వద్ద నుండి ప్రారంభమై ధవళేశ్వరం లో కవాతు ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్ మాట్లాడుతూ , ఈ కవాతు ప్రదర్శన ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించడం జరుగుతోందనీ అన్నారు. భద్రత పరంగా ఎన్నికల కమిషన్ తీసుకుంటున్న చర్యల నేపథ్యంలో కేంద్ర బలగాలు రావడం జిల్లాకి రావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డి ఎస్పి ఎమ్..అంబికా ప్రసాద్, 400 మంది కేంద్ర సి ఆర్ పి ఎఫ్ జవాన్లు, రాష్ట్ర పోలీసు బృంద సభ్యులు పాల్గొన్నారు.

## ఆత్మీయుడు కోలుకున్నందుకు దుర్గమ్మకు ప్రత్యేక పూజలు- కర్రి



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** కోరుకొండ వైఎస్ఆర్సిపి నాయకుడు కోరుకొండ ఉపసర్పంచ్ నేతుల చిన్ని ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురై ఆరోగ్య వంతులుగా కోలుకో వడంతో జక్కంపూడి గణేష్ ఆధ్వర్యంలో వైయస్సార్సీపి యూత్ కర్రి అనిల్ కుమార్ ముత్యం హరి తదితరులు దుర్గమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం కోరుకొండ శ్రీరంగపట్నం గ్రామం మధ్య కొలువై ఉన్న కనకదుర్గమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వైఎస్ఆర్సిపి యువజన విభాగం కోఆర్డినేటర్ జక్కంపూడి గణేష్ వైఎస్ఆర్సిపి యువ నాయకులు కోరుకొండ మండలం అభివృద్ధిపై కొద్దిసేపు ముచ్చటించారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ విజయమే లక్ష్యంగా పనిచేయాలని, ఏమన్నా ప్రజా ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని గణేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు కె ఆర్ జె రాజేష్, వి ఎల్ బి శివ, తాడి హరిచంద్ర ప్రసాద్ రెడ్డి, నేతుల చిన్ని, కోడూరి సత్తిరెడ్డి, పెదిరెడ్ల సురేష్, ఐల రామకృష్ణ, కొండెం వంశీ, వసంత్, తదితరులు పాల్గొన్నారు.

## విషయం ఉన్నవారికి పదవితో పనిలేదు:టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగం అధికార ప్రతినిధిగా ధర్నాల రామకృష్ణ



**కొత్తపేట మార్చి 5. విశ్వం వాయిస్ న్యూస్.** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా ధర్నాల రామకృష్ణను నియమిస్తూ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చం నాయుడు ధ్రువీకరణ పత్రం జారీ చేయడమైనది కొత్తపేట నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ బండారు సత్యానందరావు సిఫార్సు మేరకు ధర్నాల రామకృష్ణని నియమించడం జరిగింది. ఆయన జడ్పిటిసి గా ఎంపీటీసీగా పార్టీలో అనేక పదవులు చేపట్టారు. విషయం ఉన్నవారికి పదవితో పనిలేదు అన్న విధంగా ఆయన వ్యవహార శైలి ఉంటుంది అని మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కి అత్యంత సన్నిహితంగా, శ్రేయోభిలాషిగా వెన్నంటి ఉంటూ చిరకాల మిత్రుడుగా విభేదాలకు తావు లేకుండా రాజకీయంగా కొనసాగుతున్నారు. ధరనాల రామకృష్ణ ను రాష్ట్ర టిడిపి వాణిజ్య విభాగం అధికార ప్రతినిధిగా నియమించడం
చాలా సంతోషంగా ఉంది అన్నారు.

## శ్రీశైల మల్లన్న పాగాకు గ్రామోత్సవం

**అయినవిల్లి మండలం విశ్వం వాయిస్ న్యూస్**



కే.జగన్నాథ పురం గ్రామంలో భ్రమరాంబ సమేత శ్రీశైల మల్లికార్జున స్వామి వారి దివ్య పాగా కు స్వాగతం పలికారు. గత రెండు సంవత్స రాలుగా అంబాజీపేట మండలం కె.పెదపూడి గ్రామంలో చేనేత కార్మికులు గుమ్మడి అమరేశ్వర రావు పోలమాంబ దంపతులు నియమనిష్టలతో రోజుకి మూర చొప్పున నూలు మగ్గం నేత నేచి గ్రామోత్సవం నిర్వహించి నేరుగా శ్రీశైల క్షేత్రానికి బయలుదేరే సాంప్రదాయం. వారికి దేవస్థానం ఆలయ అధికారులు ప్రధాన అర్చకులు వేదమంత్రాలతో మల్లికార్జున స్వామి వారికి తలపాగా సమర్పణ చేసే ఆనవాయితీ కి ఈ సంవత్సరం కే.జగన్నాధపురం గ్రామానికి చెందిన ములికి షణ్ముఖ రావు లీలా నాగమంబ దంపతులు వారి స్వగృహంలో లక్ష్మి గణపతి హోమం,స్వామి వారి తల పాగా,అమ్మవారి చీర సారెలు,శెనగలు బసవన్న కు శెనగల మూట లకు ప్రత్యేక అభిషేకాలు పూజలు,అన్నసమారాధన నిర్వహించారు. అనంతరం అశేష భక్తజన సందోహంతో ఊరంతా తిరిగి గ్రామోత్సవం నిర్వహించి గుమ్మడి కుటుంబీకులు యధావిధిగా శ్రీశైల యాత్రకు ఉపక్రమించారు.

## ఘనంగా అష్టముఖి గండభేరుండ శ్రీ లక్ష్మీ నరసింహ సుదర్శన యాగం

**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** కోరుకొండ స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధికి లోక కళ్యాణార్థం జక్కంపూడి ఆధ్వ ర్యంలో నిర్వహి స్తున్న అష్టముఖి గండ బేరుండ శ్రీ లక్ష్మీ నరసింహ సుదర్శన యాగం రెండో రోజు కతు వులను వైయస్సార్సీపి జిల్లా అధ్య క్షులు రాజానగరం శాసన సభ్యులు జక్కంపూడి రాజా రాజశ్రీ దంపతులు నిర్వహించారు. మంగళవారం శ్రీ లక్ష్మీ నరసింహ సుదర్శన యాగంలో భాగంగా రాజా దంపతులు స్వామిఅమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సుదర్శన యాగం గురువారంతో పూర్తి అవుతుందని, యావన్మంది భక్తులు ఈ యాగాన్ని తిలకించి స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలన్నారు.





## ఏంటి మేడం ఆ ఫోజ్...?

తెలుగు బుల్లి తెర ప్రేక్షకులకు గుప్పెడంత మనసు సీరియల్ ద్వారా పరిచయం అయిన నటి జ్యోతి రాయ్. ఆ సీరియల్ లో జగతి మేడం గా నటించడంతో అందరికి ఆ పేరుతోనే సుపరిచితురాలు అయ్యింది. ఆ సీరియల్ లో వయసు ఎక్కువ ఉన్న పాత్రలో నటించడం చూశాం.ఆ సీరియల్ లో జగతి మేడం ను చూసి సోషల్ మీడియాలో జ్యోతి రాయ్ అందాల ఆరబోత ఫోటోలు చూస్తే ఎవరైనా షాక్ అవ్వాల్సిందే. ఈ మేడం ఆ మేడం ఒక్కరేనా అన్నట్లుగా నోరు వెళ్లబెడుతారు. అంతటి అందాల ఆరబోత చేస్తున్న జ్యోతి రాయ్ మరోసారి వార్తల్లో నిలిచింది. ఈసారి రెండ్ డ్రెస్ లో థైస్ ను ఎక్స్ పోజ్ చేస్తూ వీపు అందాలను చూపిస్తూ కవ్వించే విధంగా, ఊరించే విధంగా ఫోటోలకు ఫోజ్ ఇచ్చింది. గోడకు చేతులు పెట్టి ముందుకు వంగి వెనక్కి చూస్తున్నట్లుగా ఫోటోలకు ఫోజ్ లు ఇవ్వడంతో కొందరు నెటిజన్స్ ఏంటి మేడం ఆ ఫోజ్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు. ఎక్కువ శాతం మంది మాత్రం జ్యోతి రాయ్ అందాలకు ఫిదా అవుతూ లవ్ ఈమోజీలను షేర్ చేస్తున్నారు. ఈ మధ్య కాలంలో ఓటీటీ లో ఎంట్రీ ఇచ్చేందుకు రెడీ అవుతున్న జ్యోతి రాయ్ ముందు ముందు సినిమాల్లో కూడా మెరిసే అవకాశాలు ఉన్నాయి. వయసు విషయంలో అడ్డంకి లేదు అన్నట్లుగా పాతికేళ్ల పడుచు అమ్మాయిలకు కూడా జ్యోతి రాయ్ పోటీ ఇవ్వగలదు అన్నట్లుగా ఈ ఫోటోలు ఉన్నాయి. అందుకే ముందు ముందు ఐటం సాంగ్స్ లో మరియు ముఖ్య పాత్రల్లో జ్యోతి రాయ్ ని చూస్తామేమో అంటూ కొందరు కామెంట్స్ చేస్తున్నారు.



## కళ్ళజోడు లై పాప..
# వ్వాటే బ్యూటీ!

లై సినిమాతో టాలీవుడ్ లోకి అడుగుపెట్టిన అందాల భామ మేఘా ఆకాష్. మొదటి సినిమా ఫ్లాప్ అయిన కూడా నటిగా మంచి మార్కులు కొట్టేసింది. వెంటనే చల్ మోహన రంగా సినిమాలో నితిన్ తో రెండో సారి జతకట్టింది. అయితే ఈ రెండు సినిమాలు ఫ్లాప్ అయ్యాయి. కోలీవుడ్ లోకి అడుగుపెట్టిన ఈ బ్యూటీకి సూపర్ స్టార్ రజినీకాంత్ పేట సినిమాలో ఛాన్స్ వచ్చింది.

ఆ మూవీ ఏవరేజ్ టాక్ తెచ్చుకుంది. బాలీవుడ్ లోకి కూడా అడుగుపెట్టి శాటిలైట్ శంకర్ అనే సినిమా చేసింది. ఈ మూవీ డిజాస్టర్ అయ్యింది. అమ్మడు అందానికి అందం, అభినయం ఉన్నా కూడా నటిగా సరైన సక్సెస్ లు మాత్రం ఖాతాలో పడలేదు. తెలుగులో డియర్ మేఘా, గుర్తుందా శీతాకాలం, ప్రేమదేశం, రావణాసుర, మను చరిత్ర సినిమాలతో ప్రేక్షకుల ముందుకి వచ్చింది. ఇందులో ఏ ఒక్కటి కూడా కమర్షియల్ సక్సెస్ అందుకోలేదు. సినిమాలు ఫ్లాప్ అవుతున్న అవకాశాలు మాత్రం ఈ బ్యూటీకి పుష్కలంగా వస్తున్నాయి. ప్రస్తుతం ఈమె చేతిలో మూడు సినిమాలు ఉండగా అందులో ఒకటి తమిళ్ మూవీ కాగా మరో రెండు తెలుసు చిత్రాలే కావడం విశేషం. సహ కుటుంబానామ్ అనే టైటిల్ తో ఓ సినిమా రెడీ అవుతోంది.

స్టార్ హీరోయిన్ కాలేకపోయిన నటిగా మాత్రం చేతినిండా అవకాశాలు మేఘా ఆకాష్ కి ఉండటం విశేషం. సోషల్ మీడియాలో ఈ బ్యూటీ యాక్టివ్ గానే ఉంటుంది. రెగ్యులర్ గా తనకి సంబంధించిన అప్డేట్స్ ని ఫ్యాన్స్ తో షేర్ చేసుకుంటూ ఉంటుంది. ఇన్ స్టాగ్రామ్ లో ఆమె ఫోటోలకి లక్షల్లో లైక్స్ వస్తూ ఉంటాయి. తాజాగా సముద్రతీరంలో చక్కని సన్ లైట్ ని ఆశ్వాదిస్తూ క్యాజువల్ నైట్ ప్యాంట్, షర్ట్ లో ఫోటోలు తీసుకొని వాటిని ఇన్ స్టాగ్రామ్ లో షేర్ చేసింది. ఈ ఫోటోలు కాస్తా ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. కళ్ళజోడు పెట్టుకొని చక్కని చిరునవ్వుతో కుర్రాళ్ళ హృదయాలు కొల్లగొట్టేలా ఆమె ఫోజులు ఈ ఫోటోలో ఉండటం విశేషం.

### క్రీడా వాయిస్



## ఐపీఎల్ వల్లే వాళ్లను అర్థం చేసుకోగలిగా..: ధోనీ

ఇంటర్నెట్ డెస్క్: ఇండియన్ ప్రీమియర్ లీగ్ (%ఖూూ% 2024) 17వ సీజన్ సందడి మరికొద్ది రోజుల్లో ప్రారంభం కానుంది. మార్చి 22న చెన్నై సూపర్ కింగ్స్ (%జుూఖ%), రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (%=జదీ%) జట్ల మధ్య తొలి మ్యాచ్ జరగనుంది. ఈనేపథ్యంలో ఓ క్రీడా ఛానల్‌తో మాట్లాడిన చెన్నై సారథి మహేంద్ర సింగ్ ధోనీ (%మీా ఐష్ట్రశీఅఱ%).. ఐపీఎల్ టోర్నీ ఎంతో ప్రత్యేకమని తెలిపాడు. ఈసందర్భంగా తొలి సీజన్ నాటి సంగతులను గుర్తుచేసుకున్నాడు. అది అతడి మాటల్లోనే.. "2008లో ఆడిన చెన్నై జట్టు చాలా బ్యాలెన్స్‌డ్‌గా ఉంది. చాలామంది ఆల్‌రౌండర్లు అందులో ఉన్నారు. మాథ్యూ హెడెన్, మైక్ హస్సీ, ముత్తయ్య మురళీధరన్, జాకోబ్ ఓరమ్ వంటి వారిని ఒకే డ్రెస్సింగ్ రూమ్‌లో ఉంచడం, అందరి గురించి పరస్పరం తెలుసుకోవడం అనేది ఓ సవాలే. ఒక జట్టుకు నాయకత్వం వహించేటప్పుడు.. అందులో ప్రతీ ఆటగాడినీ పూర్తిగా అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం. ఆటగాడి గురించి తెలిసినప్పుడే అతడిలోని బలాలు, బలహీనతలను అంచనా వేయగలం. అప్పుడే జట్టును సరైన మార్గంలో నడిపించగలం."

"ఐపీఎల్ వల్లే విదేశీ ఆటగాళ్లను అర్థం చేసుకునే అవకాశం లభించింది. ప్రత్యర్థి జట్ల ఆటగాళ్లతో నేను ఎక్కువగా మాట్లాడే వ్యక్తిని కాదు. కానీ, ఐపీఎల్‌తో అది సాధ్యమైంది. ఈ టోర్నీతోనే విదేశీ ఆటగాళ్లను అర్థం చేసుకోగలిగా. వారి సామర్థ్యాలతో పాటు సంప్రదాయాలను కూడా తెలుసుకున్నా. వీటివల్లే ఐపీఎల్ మరింత ఆసక్తికరంగా, ప్రత్యేకంగా మారింది" అని ధోనీ తన అనుభవాలను పంచుకున్నాడు.

తన 16 ఏళ్ల ఐపీఎల్ కెరీర్‌లో 226 మ్యాచ్‌లకు కెప్టెన్‌గా వ్యవహరించిన మహీ అరుదైన రికార్డ్ సొంతం చేసుకున్నారు. అత్యధిక మ్యాచ్‌లు గెలిపించిన కెప్టెన్‌గానూ నిలిచాడు. ఈ టోర్నీలో అతడి సారథ్యంలోని జట్టు 133 సార్లు విజయం సాధించింది. సీఎస్‌కేకు ఐదు టైటిళ్లు అందించాడు.

## గురువారం నుంచి భారత్-ఇంగ్లండ్ జట్ల మధ్య ఐదో టెస్ట్



ధర్మశాల: భారత్-ఇంగ్లండ్ జట్ల మధ్య ఐదో, చివరి టెస్ట్ గురువారం నుంచి ప్రారంభం కానుంది. ఐదు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌లో తొలి టెస్ట్ ఓడిన టీమిండియా.. ఆ తర్వాత జరిగిన మూడు టెస్టుల్లో ఘన విజయం సాధించి సిరీస్‌ను ఇప్పటికే కైవసం చేసుకుంది. హిమాచల్ ప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్ చివరి సెషన్ బౌలర్లకు సహకరించనుంది. ప్ర ఇక్కడి వాతావరణం -4డిగ్రీల సెంటీగ్రేడ్‌కు పడిపోతుంది. అలాగే సాయంత్రంపూట చిరుజల్లులు కురిసే ఛాన్స్ ఉంది. ఇక్కడి వాతావరణం చల్లగా ఉండడంతో బౌలర్ల ఆధిపత్యం చెలాయించొచ్చు. మ్యాచ్ జరిగే ఐదురోజుల్లో రెండురోజుల తప్పనిసరిగా చిరుజల్లులు కురిసే అవకాశముందని ఇక్కడి వాతావరణ శాఖ ముందే హెచ్చరించింది. పూర్తి మ్యాచ్ సూర్యకిరణాల వెలుగుతో జరగడం కష్టం. ఇంగ్లండ్ కెప్టెన్ బెన్‌స్టోక్స్ పేసర్లపై భారం వేయగా.. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ ఈ టెస్ట్‌కు బుమ్రాకు విశ్రాంతి నిచ్చాడు. రోహిత్ కూడా పేసర్లనే నమ్ముకుంటే సిరాజ్, ముఖేష్, ఆకాశ్ దీప్‌లలో ఇద్దరికి చోటు దక్కడం ఖాయం. 2017లో చివరిసారిగా ఈ మైదానంలో భారత్-ఆస్ట్రేలియా జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. ఆ మ్యాచ్‌లో భారత్ 8వికెట్ల తేడాతో ఆసీస్‌ను చిత్తుచేసింది. రవీంద్ర జడేజాకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించగా.. అతడు నాలుగు వికెట్లు తీయడంతోపాటు 63పరుగులు చేసి టీమిండియా గెలుపులో కీలకపాత్ర పోషించాడు.

## ముంబయికి షాక్.. ప్రతీకారం తీర్చుకున్న దిల్లీ క్యాపిటల్స్

దిల్లీ: మహిళల ప్రీమియర్ లీగ్ (WPL)లో ముంబయి ఇండియన్స్ (Mumbai Indians Women) కు దిల్లీ క్యాపిటల్స్ (Delhi Capitals Women) షాక్ ఇచ్చింది.

29 పరుగుల తేడాతో ఆ జట్టుపై ఘన విజయం సాధించింది. 193 పరుగుల భారీ లక్ష్యంతో బ్యాటింగ్ చేసిన ముంబయి నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 163 పరుగులు చేసింది. అమన్‌జోత్ కౌర్ (42), మాథ్యస్ (29), సజనా (24లి) మినహా మిగతావారు విఫలం అయ్యారు. దిల్లీ బౌలర్లలో జెస్ జొనాసెన్ మూడువికెట్లు తీయగా, మారిజానె కాప్ రెండు వికెట్లు పడగొట్టింది. అంతకుముందు బ్యాటింగ్ చేసిన దిల్లీ.. జెమీమా (69), కెప్టెన్ మెగ్ లానింగ్ (53) అర్ధశతకాలతో రాణించడంతో 4 వికెట్ల నష్టానికి 192 పరుగులు చేసింది. దిల్లీ బ్యాటర్లు మొదటి నుంచి జోరు చూపించారు. ఓపెనర్లు లానింగ్, షెఫాలి వర్మ(28)తో తొలి వికెట్‌కు 48 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. ఆ తర్వాత బ్యాటింగ్‌కు వచ్చిన ఎలిస్ క్యాప్సే(28), మారిజాన్నె (11) ఫర్వాలేదనిపించారు. జెమీమా (69), జెస్ జొనాసెన్(4) పరుగులతో నాటౌట్‌గా నిలిచారు. ముంబయి బౌలర్లలో షబ్నిమ్, సైకా ఇషాకీ, పూజా వస్త్రాకర్, హేలీ మ్యాథ్యూస్ ఒక్కో వికెట్ పడగొట్టారు.






VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com